మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 15 | కర్నూలు | శుక్రవారం ఫిబ్రవరి 20 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను

శ్రీచక్ర

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

# మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

**మానవ అభివృద్ధిలో ఎఐది కీలక భూమిక**

**భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది**

**ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(శ్రీచక్ర) : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసవి ాక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుక ుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభి,వృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుంద న్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపు తుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగల మనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ శాసిం చకూడ దని, వ ునమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేధ వినియో గంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ పిలుపుని చ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

# ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..

**డెడికేటెడ్ బీసీ కమిషన్ ఏర్పాటు..**



అమరావతి, ఫిబ్రవరి 19(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్లకు ఖరారుకు సంబంధించి.. డెడికేటెడ్ కమిషన్‌ను నియమిస్తూ.. సీనియర్ ఐఏఎస్ మాజీ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ నిర్ధారించేందుకు బీసీ జనాభా లెక్క తేల్చాలని కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది.జనాభా తేల్చేందుకు.. సంబంధిత సంస్థలు, ముఖ్యమైన వ్యక్తులు, ఇతర సంఘాల నుంచి వివరాలు సేకరించాలని ప్రభుత్వం పేర్కొంది. 45 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఏపీ సర్కార్ ఉత్తర్వుల్లో ఆదేశాలు జారీ చేసింది.

# ఉప్పాడతీర ప్రాంత అభివృద్ధి లక్ష్యం

**అన్నిశాఖల సమన్వయంతో ప్రణాళికలు**

**ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

అమరావతి,ఫిబ్రవరి19(శ్రీచక్ర) ):ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళి కలకు రూపొందించినట్లు చెప్పారు. 'గతేడాది అక్టోబర్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాం. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతుల్లో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారుల జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందు పర్చాం. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చడంతోపాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నాం అని ఆయన అన్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెరైన్ ఫిషరీస్ నిపుణులు, సహకారంతో రూపొంది ంచిన ఈ ప్రణాళికను త్వరలో పిఠాపురం పర్యటనలో ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక – ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తు_న్నానని పవన్ అన్నారు.

# కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ.139 కోట్లు

**రూసా కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశాం**

**అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్**



అమరావతి,ఫిబ్రవరి 19(శ్రీచక్ర) : కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ.139 కోట్ల నిధులు మంజూరు చేశామని... దాంట్లో రూసా కింద రూ.55 కోట్లు ఖర్చు చేశామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఏ కార్యక్రమం చేసినా క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ తీసుకుంటున్నామని తెలిపారు. ఏపీ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఆరో రోజు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాలతో సభను మొదలుపెట్టారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. కర్నూలు పార్లమెంట్ చుట్టు పక్కల ఎక్కవ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. క్లస్టర్ యూనివర్సిటీల్లో ఫోకస్ స్జబెక్టులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంట ున్నామని చెప్పారు. అందుకే స్పెషలైజేష న్‌లపైనా శ్రద్ధ తీసుకు ంటున్నామని తెలిపారు. బ్యాలెన్స్ పనులు వచ్చే అకాడమిక్ ఇయర్‌లో పెండింగ్ నిధులు మంజూరు చేస్తామని మంత్రి లోకేశ్ సభలో పేర్కొన్నారు.సమగ్ర శిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగుల వేతనాలను 50 శాతం పెంచే ఉద్దేశం ఉందా అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు ప్రశ్నించారు. వీరంతా చాలా తక్కువ జీతాలతో పనిచేస్తున్నారని తెలిపారు. వారి జీతభత్యాలు పెంచాలని, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆ తర్వాత ఎమ్మెల్యే పార్థసారథి కస్తూరిబా బాలికా విద్యాలయాలపై మాట్లాడ ారు. కస్తూరిబా బాలికా విద్యాల యాల్లో ఆడపిల్లలకు గొప్పగా విద్యనందిస ్తున్నాయని తెలిపారు. ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు దొరకని పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం 79 శాతం ఉత్తీర్ణత ఉన్న స్కూళ్లు త్వరలో 90 శాతం ఉత్తీర్ణత సాధించే అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని కస్తూరిబా బాలికా విద్యాలయాలను ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు.ఎ మ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానం ఇచ్చారు. సమగ్ర శిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న ఉపాధ్యాయ ులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎంత వేతనం చెల్లిస్తున్నారని మంత్రి నారా లోకేశ్ ప్రశ్నిం చారు. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఆంధప్రదేశ్‌లోనే ఎక్కువ జీతాలు ఇస్తునా ్నమని మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉందని, ఈ అంశాలను కేంద్ర దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, సీజనల్ హాస్టళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి లోకేశ్. త్వరలోనే వాటిని ప్రారంభి ంచనున్నట్లు ప్రకటించారు. డీఎస్సీలో కర్నూలు జిల్లాకు అదనపు ఉపాధ్యాయులను శాంక్షన్ చేశామన్నారు. త్వరలోనే డీఎస్సీని జాబ్ క్యాలెండర్ కింద విడుదల చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. గతంలో క్రైస్తవ ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయా అని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అసెంబ్లీలో ప్రశ్న లేవనెత్తారు. గుంటూరులో క్రిస్టియన్ భవన్ నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందని అడిగారు ఎమ్మెల్యే. దీనిపై మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సమాధానం ఇస్తూ.. క్రైస్తవ ఆస్తుల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం లేదని స్పష్టం చేశారు. జగన్ క్రిస్టియన్ కాదని అనుకుంటున్నానని... ఎందుకు ఐదేళ్ల పాటు ఆ క్రైస్తవ భవన్ పూర్తిచేయ ులేదని ప్రశ్నించారు. ఎందుకు ఆయన తనహయంలో ఇవ్వలేదని అడిగారు. ఇప్పుడు కూటమి వచ్చింది కనుక త్వరలోనే పెండింగ్ పనులు పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తేస్తామని హామీ ఇచ్చారు. ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధం జరుగుతున్నం దున జెరుసలేం యాత్రకు ఆస్కారం లేకుండా ఉందని మంత్రి ఎండీ ఫరూక్ పేర్కొన్నారు.

# పాత రుసుముల ప్రకారమే ట్రేడ్ లైసెన్స్ కట్టండి

**వ్యాపారస్తులకు ఊరట కల్పిస్తూ కీలక నిర్ణయం**

**తీసుకున్న రాష్ట్ర మంత్రి టీజీ భరత్**



కర్నూలు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) : కర్నూలు నగరంలోని వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ ఫీజులను పాత రుసుముల ప్రకారమే కట్టాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెంచిన ట్రేడ్ లైసెన్స్ ఫీజును ఇప్పుడే అమలు చేయవద్దని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు మంత్రి టీజీ భరత్ ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాదిలో పాలకవర్గం నగరంలోని ట్రేడ్ లైసెన్స్ రుసుములను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పుడే అమలు చేయవద్దని మంత్రి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, బలవంతంగా వసూలు చేయొద్దని స్పష్టం చేశారు. వ్యాపారస్తులపై అదనపు భారం పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. వ్యాపారస్తులు పాత ఫీజుల ప్రకారమే ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలన్నారు

# తిరుమల లడ్డూ కల్తీపై వైసిపి క్షమాపణలు చెప్పాలి

**కల్తీ జరిగిందని నాటి ఛైర్మన్లు సైతం అంగీకరించారు**

**మండలిని తప్పు పట్టించిన వైసిపి సభ్యులు**

**మంత్రి అచ్చన్నాయుడు ఆగ్రహం**



అమరావతి,ఫిబ్రవరి 19(శ్రీచక్ర) : వైసిపి నేతలు క్షమాపణలు చెప్పిన తరవాతనే చర్చకు ప్రభుత్వం అంగీకరిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శాసనమండలిలో తిరుపతి లడ్డూలో కల్తీ జరుగలేదని వైసీపీ నాయకులు చెప్పింది అబద్ధమని మంత్రి ఆరోపించారు. కల్తీ నెయ్యి అంశంపై చర్చ జరపాలంటే ముందు వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని మాజీ టీటీడీ ఛైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి స్పష్టంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. ఈ మేరకు వైసీపీపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థా ం యిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. మూడు రోజుల నుంచి సంబంధం లేని విషయాలు తీసుకువచ్చి సభా సమయాన్ని వైసీపీ సభ్యులు వృధా చేస్తున్నారని మండిప డ్డారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని అన్ని నివేదికలు నిర్ధారించాయని, అందుకే కూటమి ప్రభుత్వం పాత టెండర్లను రద్దు చేసి కొత్త టెండర్లను పిలిచిందని మంత్రి వివరించారు. కొత్త టెండర్లలో కిలో నెయ్యి 650 రూపాయలకు ఇచ్చారని చెప్పారు. కిలో నెయ్యి 350 రూపాయలకు ఎక్కడ ఇచ్చారో వైసీపీ సభ్యులు చూపించాలని అచ్చెన్నాయ ుడు సవాల్ విసిరారు. హెరిటేజ్ డైరీ.. ఉన్నత ప్రమాణాలకు చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కుటుంబం సభ్యులకు అప్పగించారని తెలిపారు. ప్రభుత్వం నుంచి హెరిటేజ్‌తో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని పాలసీ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. కల్తీ నెయ్యి మీద చర్చకు అనుమతి ఇవ్వాలంటే, కల్తీ జరుగలేదని చెప్పిన వైసీపీ నాయకులు ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# అట్టడుగున ఆంధ్రరాష్ట్ర పురోగతి

**వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు ప్రకటనలు**

**రాష్ట్ర ఆదాయాలు పక్కదోవ పట్టాయి**

**దోచుకో..పంచుకో..తినుకో**

**ఇదే చంద్రబాబు విధానం అంటూ జగన్ విమర్శలు**

అమరావతి,ఫిబ్రవరి19(శ్రీచక్ర) :మన రాష్ట్ర పురోగతి అట్టడుగున ఉందని..కానీ వృద్ధిరేటులో దూసుకుపో తున్నట్లు చంద్రబాబు చెప్తున్నారని మాజీ సీఎం జగన్ అన్నారు.. చంద్రబాబు ఎవరికి చెవిలో పూలు పెడుతున్నారు.. తాజాగా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన రాష్ట్ర పరిస్థితులపై మాట్లాడారు. చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు పక్కదోవ పట్టాయ న్నారు.. దోచుకో.. పంచుకో.. తినుకో అన్నట్లుగా టీడీపీ నేతల వ్యవహారం ఉందని విమర్శించారు.. వనరులు మొత్తం దోచేస్తున్నారన్నారు.. ఆయనకు ఒక విమానం.. దాంతో ఒక హెలికాప్టర్ ఉందని.. లోకేష్, పవన్‌కు కూడా సేమ్ అలాగే ఉన్నాయన్నారు. కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తాడు.. తర్వాత రోజు ఉదయాన్నే విజయవాడ వస్తారని విమర్శిం చారు. ప్రైవేట్ ఫ్లైట్‌లో కొలంబో వెళ్ళి మ్యాచ్ చూస్తారు.. టీవీలో చూస్తే మ్యాచ్ కనిపించదా?.. నేను కూడా మ్యాచ్ టీవీలోనే చూశానన్నారు. అప్పులపై మళ్ళీ మళ్ళీ గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారని.. ఎన్నిసార్లు సాక్ష్యాలు, ఆధారాలు చూపినా అదే అబద్దాలు ఆడుతున్నారన్నారు.. కుక్క తోక వంకర అన్నట్లుగా చంద్రబాబు వ్యవహారం ఉందని తీవ్రంగా విమర్శించారు.. ప్రజలకు తెలిసిపోత ుంది అని బ్జడెట్ పేపర్స్ లో అప్పుల టేబుల్ ఎత్తివేశారన్నారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. ఇక్కడ దాచిపెట్టవచ్చు కానీ ఇతర నివేదికల్లో ఏమీ చేయలేరని తెలిపారు చూసినా కనిపిస్తుందని క్లియర్ గా ఉంటుందని మాజీ సీఎం జగన్ అన్నారు.. 2023–24 కు రాష్ట్రానికి సంబంధించిన అప్పులు మొత్తం రూ. 2, 57, 509 కోట్లు.. చంద్రబాబు దిగితే నాటికి రూ. 3.90 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయన్నారు..

# సంపాదకీయం

## డిజిటిల్ ఇండియా చట్టం....

ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగం పెను సవాలుగా మారుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. మైనర్లు లేదా చిన్న పిల్లలు సోషల్ మీడియాకు బానిసలవుతున్నారనే ఆందోళనల నేపథ్యంలో వయస్సు ఆధారిత పరిమితులువిధించే అంశంపై ప్రభుత్వం తీవ్రంగా చర్చిస్తోంది. ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. పిల్లల మానసిక ఆరోగ్యం, ఆన్‌లైన్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన సూచించారు.సోషల్ మీడియా వేదికలు యువతపై చూపిస్తున్న ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఆస్ట్రేలియా వంటి దేశాలు ఇప్పటికే 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించే దిశగా చట్టాలు చేశాయి. భారత్‌లో కూడా ఇటువంటి నిబంధనలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. “పిల్లల భద్రత విషయంలో మేము రాజీ పడము. సోషల్ మీడియా వాడకానికి కనీస వయస్సు ఎంత ఉండాలనే దానిపై వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నాము. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు కానీ, లోతైన చర్చలు మాత్రం జరుగుతున్నాయి” అని స్పష్టం చేశారు.చిన్న వయస్సులోనే సోషల్ మీడియాకు అలవాటు పడటం వల్ల పిల్లల్లో ఏకాగ్రత తగ్గడం, నిద్రలేమి, సైబర్ బుల్లింగ్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అశ్లీల కంటెంట్ లేదా హానికరమైన గేమింగ్ యాప్‌లు పిల్లల దారి మళ్లిస్తున్నాయని తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రస్తుతం చాలా సోషల్ మీడియా సంస్థలు 13 ఏళ్లు నిండిన వారు ఖాతా తెరవవచ్చని చెబుతున్నప్పటికీ, వయస్సును ధృవీకరించే బలమైన వ్యవస్థలు లేవు. దీనివల్ల పదేళ్ల లోపు పిల్లలు కూడా తప్పుడు వివరాలతో లాగిన్ అవుతున్నారు. ప్రభుత్వం తీసుకురాబోయే కొత్త నిబంధనల వల్ల ‘ఏజ్ వెరిఫికేషన్’ ప్రక్రియ మరింత కఠినతరం కానుంది.అమెరికా, యూరోపియన్ దేశాల్లో కూడా సోషల్ మీడియా (సంస్థలపై కఠినమైన నిబంధనలు విధిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు పిల్లల డేటాను ఎలా సేకరిస్తున్నాయి? వారికి ఎటువంటి కంటెంట్‌ను చూపిస్తున్నాయి? అనే దానిపై నిఘా పెరిగింది. భారత్ కూడా ఇప్పుడు అదే బాటలో పయనిస్తోంది. ప్రతిపాదిత ‘డిజిటల్ ఇండియా చట్టం’ లో భాగంగా సోషల్ మీడియా సంస్థలకు జవాబుదారీతనాన్ని పెంచాలని కేంద్రం యోచిస్తోంది.ప్రభుత్వం కేవలం నిషేధాలకే పరిమితం కాకుండా, డిజిటల్ అక్షరాస్యతను పెంచడంపై కూడా దృష్టి సారిస్తోంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు తమ అల్గారిథమ్‌లను మార్చుకోవాలని, పిల్లలకు హాని కలిగించే కంటెంట్ రాకుండా చూడాలని మంత్రి సూచించారు. ఒకవేళ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించే అవకాశం కూడా ఉంది. అయితే ఈ ప్రక్రియలో ఇంటర్నెట్ స్వేచ్ఛకు, గోప్యతకు భంగం కలగకుండా చూడటం కూడా ప్రభుత్వానికి ఒక సవాలుగా మారింది.మొత్తానికి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా ప్రపంచంలో కలకలం రేపుతున్నాయి. డిజిటల్ ఇండియా చట్టం భారతదేశం నుండి దాని మొత్తం చరిత్రలో వెలువడే అత్యంత ముఖ్యమైన ఐటీ చట్టం అవుతుంది మరియు రాబోయే దశాబ్దం లేదా రెండు దశాబ్దాల పాటు మొత్తం దేశం యొక్క డిజిటల్ చట్టాలను సమర్థవంతంగా నియంత్రిస్తుంది. ఈ కొత్త చట్టంతో, దేశం తన డిజిటల్ చట్టాలను భవిష్యత్తుకు అనుగుణంగా మార్చుకోవాలని మరియు వ్యాపారాలు ప్రపంచ స్థాయిలో పోటీ పడటానికి వీలు కల్పించాలని ఆశిస్తోంది. అదనంగా, డిజిటల్ ఇండియా చట్టం యొక్క ముసాయిదా రూపకల్పనలో అనేక మంది వాటాదారులను (పౌరులను) పాల్గొనడానికి మరియు సంప్రదించడానికి భారత ప్రభుత్వం ప్రయత్నించింది, దీని నియమాలు మరియు చట్రం కనీసం వచ్చే దశాబ్దం పాటు దేశంలో సమగ్ర ఐటీ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేసేలా చూసుకోవాలి.అయితే, అంతిమ లక్ష్యం పౌరుల గోప్యతా హక్కుల కోసం బలమైన చట్టాలను నిర్ధారించడం మరియు ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంపొందించడం మాత్రమే కాదు – డిజిటల్ ఇండియా చట్టం భారతీయ వ్యాపారాలకు డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి మరియు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా దేశాన్ని ప్రపంచవ్యాప్త డిజిటల్ పవర్‌హౌస్‌గా మార్చడానికి రూపొందించబడింది. డిజిటల్ ఇండియా చట్టం చుట్టూ కేంద్రీకృతమై, భారతదేశం 2026 నాటికి ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థను సాధించగలదని చంద్రశేఖర్ విశ్వసిస్తున్నారు. భారత పార్లమెంటు నవంబర్ 2022లో ప్రతిపాదించబడిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2022 తో పాటు డిజిటల్ ఇండియా చట్టాన్ని అమలు చేయాలని యోచిస్తోంది డేటాను ప్రాసెస్ చేయడంపై మాత్రమే దృష్టి సారిస్తుంది.2000 నాటి ఐటీ చట్టం చాలా కాలం చెల్లినది మరియు దాని ప్రారంభంలో “ఇంటర్నెట్” గురించి దాదాపుగా ప్రస్తావించబడలేదు. భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న దేశం అనే స్థాయికి చేరుకుంటున్నందున, , కానీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు మాత్రమే నిర్వచించబడిన నియమాలు ఉన్నాయి.

## బాలాజీ ఫిజియో థెరపీ క్లినిక్ 14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



కోట :ఫిబ్రవరి 19 (శ్రీ చక్ర):కోట మండలంలో 2013 సంవత్సరం నుండి గత 13 సంవత్సరాలుగా ఫిజియోథెరపీ నందు ఉత్తమ సేవలు అందించి నేడు 14వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా మా శ్రేయోభిలాషులకు,మా మిత్రులకు, పేషెంట్లకు శుభాకాంక్షలు,రైతు కుటుంబంలో పుట్టి వైద్య విద్యను అభ్యసించి పేదలకు తన వంతుగా సేవ చేయాలనే దృక్పథంతో కోట పట్టణంలో బాలాజీ ఫిజియోథెరపీ క్లినిక్ ను ప్రారంభించి నాటి నుండి నేటి వరకు అటు వైద్యరంగంలో ఇటు సేవా రంగంలో దూసుకుపోతున్న డాక్టర్ ముత్తుకూరు.బాలసుబ్రమణ్యం, వైద్యాన్ని వ్యాపారంగా చేస్తున్న ఈ రోజుల్లో వైద్యరంగంలో కూడా ఎంతోమందికి సేవ చేయొచ్చు అన్న ఆలోచనతో గూడూరు డివిజన్ స్థాయిలో కోట,వాకాడు, చిట్టమూరు మండలాల ప్రజలకు ఎముకలు,కీళ్లు,నరాలకు సంబంధించి పక్షవాతం మూతి వంకర ఎటువంటి సమస్యలు ఉన్న అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యానికి మించి సేవలందించి వారికి అన్ని రకాలుగా సహాయ,సహకారాలు అందించడం జరుగుతుంది.ఇటు సేవారంగంలో కూడా బాలాజీ ఫిజియోథెరపీ క్లినిక్ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం పట్టణంలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులకు పేదలకు తన వద్దకు సాయం అంటూ వచ్చిన ఎంతోమందికి తమ కుటుంబం తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుంది.ఎంతో ఖర్చుతో కూడిన వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు తమ క్లినిక్ ద్వారా ఉచితంగా ట్రీట్మెంట్ చేసి దానికి తగినటువంటి మందులు కూడా ఉచితంగా ఇచ్చి వారి కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్న బాలాజీ ఫిజియోథెరపీ క్లినిక్ వైద్యులు ముత్తుకూరు.బాలసుబ్రమణ్యం ఇలాంటి సేవాగుణం మంచితనం వైద్య రంగంలో నిరుపేదలకు సేవ చేస్తున్న ఇలాంటి వ్యక్తులు భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లో కూడా ముందుకు వచ్చి సేవ చేయాలని ప్రజలు ఆకర్షిస్తున్నారు.

## తమ న్యాయ మైన డిమాండ్లు సాధించే వరకూ పోరాటం

### పి ఎ సి ఎస్ ఉద్యోగులు డిమాండ్, పలు ప్రజా సంఘాలు మద్దతు





రామచంద్రపురం, ఫిబ్రవరి 19( శ్రీచక్ర) తమ న్యాయపరమైన డిమాండ్లు సాధించే వరకూ పోరాట కొనసాగుతోందని పలువురు పి ఎ సి ఎస్ ఉద్యోగులు డిమాండ్ చేశారు.ఈమేరకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పి ఎ సి ఎస్ ఉద్యోగుల సమ్మె లో భాగంగా రామచంద్రాపురంలో సమ్మె శిబిరం ఏర్పాటు చేసారు. దీంతో సమ్మెబాట పుట్టిన వారికి పలు ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించారు. శిబిరాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, సహకారం సంఘాల యూనియన్ రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ, జిల్లా కోశాధికారి బొబ్బ సుబ్రహ్మణ్యం చౌదరి మాట్లాడుతూ ఫిబ్రవరి 16 నుండి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో పనిచేస్తున్న ఉభయ యూనియన్ల ఆధ్వర్యంలో 8 వేల మంది ఉద్యోగులు తమ కోర్కెల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నారని పేర్కొన్నారు గత 2 నెలలకు పైగా ఉద్యోగులు అనేక రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో ఉద్యోగులకు సమ్మె చేయడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. ఉద్యోగుల వేతనాలు , సర్వీసు కండీషన్ల అమలు కోసం జారీ చేసిన ఆపరేషన్ గైడ్‌లైన్స్‌లో మార్పులు చేయాలని ఉద్యోగులు కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం స్పందించాలని కోరారు . సహకార సంఘ జిల్లా నాయకులు వి రామకృష్ణ పోలిశెట్టి ఈశ్వరుడు గొడవర్తి సూర్యనారాయణ పిల్లి శ్రీనివాస్ చిక్కం సురేంద్ర డివిజన్లో గల అధిక సంఖ్యలో సీఈఓ లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ హత్య కేసులో నెం2గా ఎమ్మెల్సీ భార్య

రాజమండ్రి, ఫిబ్రవరి 19, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసు ఇప్పుడు మరో కీలక మలుపు తిరిగింది. వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు ప్రధాన నిందితుడిగా ఉన్న ఈ కేసులో ఆయన భార్య అనంత లక్ష్మి దుర్గ అలియాస్ రోజా పాత్ర కూడా ఉందని ప్రత్యేక దర్యాప్తు బృందం నిర్ధారించింది. ఈ హత్యకు ఆమె కేలవం సహకరించడమే కాకుండా, సాక్ష్యాలను తారుమారు చేయడంలో కూడా కీలక పాత్ర పోషించిందని సిట్ తేల్చి చెప్పింది. దీంతో ఆమెను ఈ కేసులో రెండో నిందితురాలిగా చేరుస్తూ రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. ఈ కేసు వెనుక ఉన్న దారుణమైన నిజాలను సిట్ అధికారులు వెలికి తీశారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులు ఈ కేసును మొక్కుబడిగా విచారించారని కీలకమైన సాంకేతిక ఆధారాలను వదిలేశారని కూటమి ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించింది. దీంతో గత ఏడాది జులైలో సిట్ ఏర్పాటు చేశారు. సీసీ ఫుటేజ్, కాల్ రికార్డులు, ఫోరెన్సిక్ రిపోర్టులు ఆధారంగా రోజా పాత్రను నిర్ధారించారు. హత్య జరిగిన రోజున రాత్రి రోజా అనంతబాబుతో కలిసి కారులో ప్రయాణించారని, మృతదేహాన్ని తరలించే సమయంలో కూడా ఆమె వాహనంలో ఉన్నారని సీసీ ఫుటేజ్ ద్వారా స్పష్టమైంది. గతంలో తాను ఆసుపత్రిలో ఉన్నానని ఆమె ఇచ్చిన వాంగ్మూలం పచ్చి అబద్ధమని, ఆమె ఆ సమయంలో హత్య జరిగిన ప్రదేశంలోనే ఉన్నట్టు సిట్ అధికారులు నిరూపించారు.

హత్యకు కారణం కేవలం 20 వేల బాకీ?సుబ్రహ్మణ్యం సుమారు ఆరేళ్లపాటు అనంతబాబు వద్ద డ్రైవర్‌గా పని చేశాడు. తన పెళ్లి ఖర్చుల కోసం అనంత బాబు దగ్గర యాభై వేలు అప్పుగా తీసుకున్నాడు. అందులో 30 వేలు తిరిగి చెల్లించాడు. మిగిలిన ఇరవేల కోసం అనంతబాబు కక్ష పెంచుకున్నారని సమాచారం. హత్యకు మూడు నెలల ముందే సుబ్రహ్మణ్యం పని మానేయడం వారికి మరింత ఆగ్రహం కలిగించింది. ఒకానొక సందర్భంలో అనంతబాబు ఫోన్ చేసి, డబ్బులు ఇవ్వకపోతే కాళ్లు చేతులు నరికేస్తా అని సుబ్రహ్మణ్యం తండ్రిని బెదిరించారని అంటున్నారు.

2022 మే 19 అనంత బాబు పుట్టిన రోజు. ఆ రాత్రి తన ఫ్లాట్‌లో భార్యతో కలిసి ఆయన ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. వేడుక ముగిసిన తర్వాత రాత్రి 10.15గంటల సమయంలో బయటకు వచ్చిన అనంతబాబు, సుబ్రహ్మణ్యం స్నేహితులతో కలిసి మద్యం తాగతున్న చోటికి వెళ్లి, తన ఐ20 కారులో ఎక్కించుకొని తీసుకెళ్లారు.

హత్యకు ముందు లక్ష్మీ దుర్గ తన అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ కూతురిని ఒక పెద్ద కర్ర కావాలని అడగం, ఆమె లేదనడంతో తీవ్ర ఒత్తిడి చేయడం వంటి విషయాలను సిట్ గుర్తించింది. ఆ రాత్రి 10.37 గంటల సమయంలో కాకినాడ వీవీ కుమార్ గెస్ట్ హౌస్ సమీపంలోని చీకటి ప్రేశంలో సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసినట్టు ఆధారాలు చెబుతున్నాయి.

ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, ఈ హత్యకు ముందు, ఆ తర్వాత అనంతబాబు, రోజూ నాలుగైదు సార్లు దుస్తులు మార్చుకుని హడావుడిగా తిరుగుతున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి.

ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నంహత్య చేసిన తర్వాత దాన్ని రోడ్డు ప్రవదంగా మార్చేందుకు అనంతబాబు పకడ్బందీగా ప్లాన్ చేశారు. అర్ధరాత్రి సమయంలో సుబ్రహ్మణ్యం తండ్రికి ఫోన్ చేసి, నాగమల్లి తోట దగ్గర ప్రమాదం జరిగిందని, ఆసుపత్రికి తీసుకెళ్లమన్నానని అబద్ధం చెప్పారు. తీరా చూస్తే ఆ సమయంలో ఆయన లొకేషన్ ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డు ప్రాంతంలో ఉంది. చివరకు మృతదేహాన్ని సుబ్రహ్మణ్యం ఇంటి మముందు పడేసి, ఎవరికీ తెలియకుండా అంత్యక్రియలు చేసేస్తే రెండు లక్షలు ఇస్తానని కుటుంబ సభ్యులను బెదిరించారు. బాధితులు ఎదురు తిరగడంతో అక్కడి నుంచి పరారయ్యారు. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ ఒత్తిళ్ల వల్ల పోలీసులు ఈ కేసును సరిగా విచారించలేదని, బాధితుల తరఫున న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు ఆరోపిస్తున్నారు. ప్రధాన నిందితుడిని కాపాడేందుకు సాంకేతి ఆధారాలను సేకరించకుండా వదిలేశారని సిట్ విచారణలో తేలింది. ప్రస్తుతం లక్ష్మీదుర్గకు నోటీసులు పంపినప్పటికీ, ఆమె హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసి పరారీలో ఉన్నారు. ఈమెకు సమాచారం లీక్ చేసిన రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సిట్ సూచించింది.

## ఎమ్మెల్యే దాత్రుత్వంతో దేవాలయ నిర్మాణానికి లక్షా నూట పదహారు రూపాయలు ఆర్థిక సాయం



కోట : ఫిబ్రవరి 19 (శ్రీ చక్ర):కోట మండలంలోని రాఘవాపురం గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ దాత్రుత్వంతో 1,116 (లక్షా నూట పదహారు రూపాయలు) అందజేశారు.ఈ సందర్భంగా గురువారం రాఘవాపురం గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద తిరుపతి పార్లమెంటు మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్,నెల్లూరు పల్లి కొత్తపాలెం పెన్నక్కచెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ నెల్లూరు మోహన్ రెడ్డి,చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల శ్రీనివాసులు,కోట ఎస్సై పవన్ కుమార్ చేతుల మీదగా దేవాలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.అనంతరం చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల.శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణ పనులు నిమిత్తం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆర్థిక సాయం అందించడం సంతోషదాయకంగా ఉందన్నారు. దీంతో ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మర్రిబోయిన. కిష్టయ్య,చాపల మస్తానయ్య, శ్రీరామ్ జగన్నాథం,చిట్టేటి నాగయ్య,పసుపులేటి వేణు, శ్రీరామ్ రవి,శ్రీరామ్ అల్లెయ్య, శ్రీరామ్ రమణయ్య,శ్రీరామ్ నాగరాజు,శ్రీరామ్ దినేష్,శ్రీరామ్ వెంకట రమణయ్య చాపల రమణయ్య చిట్టేటి మణి,చాపల వంశీ,శ్రీరామ్ వంశీ,శ్రీరామ్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## బాల్య వివాహాల పై అవగాహన కలిగి ఉండాలి...,

### అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ సిడిపిఓ ముని కుమారి...,



కోట: ఫిబ్రవరి 19 (శ్రీ చక్ర ):బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోట మండల అంగన్వాడి ప్రాజెక్టు సిడిపిఓ మునికుమారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం కోట మండలం గూడలి గ్రామంలోని గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో సిడిపిఓ మునికుమారి మహిళలకు బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.బాల్య వ్యవహారాలను చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని అన్నారు.ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే వివాహం జరిపిస్తే మానసిక,శారీరక అనర్థాలు సంభవిస్తాయని తెలిపారు.వారికి జన్మించే పిల్లలు కూడా ఆరోగ్యకరంగా ఉండరని వైకల్యం కలిగి ఉంటారనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఆడపిల్లలకు బాల్య వివాహం చేయరాదని వయస్సు నిండే వరకు వేచి చూడాలని సీడీపీఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత,పాఠశాల టీచర్ మల్లిఖార్జున్,ఏఎన్ఎం సుగుణ,ప్రవళిక,ఆశా వర్కర్ తులసి, అంగన్వాడీ హెల్పర్ సులోచన,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## కోటలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు..,

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..,

### ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ..,

కోట : ఫిబ్రవరి 19 (శ్రీ చక్ర): విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మరాఠా యోధుడు,హిందూ హృదయ సామ్రాట్,ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను మండల కేంద్రమైన కోటలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరైన విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు ఛత్రపతి శివాజీ మహరాజ్ చిత్రపటాన్ని చేతపట్టి,జోహార్ ఛత్రపతి శివాజీ మహరాజ్,జోహార్ శంభాజీ మహరాజ్,భారత్ మాతా కీ జై,జై శ్రీరామ్,జై భవానీ వీర శివాజీ, మాతరం మాతరం వందే మాతరం,భరత మాత బిడ్డలం భగత్ సింగ్ తమ్ములం అంటూ నినాదాలు చేస్తూ కోట గాంధీ బొమ్మ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకూ కోట ప్రఖండ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విశ్వనాథం వాసు,నాసిన శ్రీనివాసులు, సుబ్బారావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో విశ్వనాథం వాసు చేతుల మీదుగా రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొగలుల దండయాత్రను, దురాక్రమణను తన చిన్న వయస్సులోనే ఎదిరించి,మొగలుల హిందూ వ్యతిరేక చర్యలను తన నేతృత్వంలోని ప్రజల ద్వారా అడ్డుకొని హిందూ సామ్రజ్య పరిరక్షణకు పోరాడిన ఛత్రపతి శివాజీ మహరాజ్ బాటలో దేశ ప్రజలందరూ పయనించి దేశ భక్తితో ధర్మ వరిరక్షణకు,దేశ సమైఖ్యతను సమగ్రతను పరిరక్షంచేలా ప్రజలు ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ర్యాలీ అనంతరం లడ్డూలు పంపిణీ చేశారు.






## అంగరంగ వైభవంగా మారెమ్మ అవ్వ దేవర ఉత్సవాలు,





ఎమ్మిగనూరు,(రూరల్) ఫిబ్రవరి, 19 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు మండల పరిధిలోని కడిమెట్ల గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ శ్రీ మారెమ్మ అవ్వ దేవర మహోత్సవాలను పురస్కరించుకొని ఆధ్యాత్మిక శోభ, అమ్మవారి ఉత్సాహం,భక్తి శ్రద్ధలతో కూడిన వాతావరణంలో విశేష పూజ కార్యక్రమాలు జరిగాయి. మారెమ్మ అవ్వ ఉత్సవాలను తిలకించడానికి చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంత ప్రజలే కాకుండా, ఇతర జిల్లాల నుండి ప్రజలు కూడా భారీ సంఖ్యలో పాల్గొనడంతో ఒక్కసారిగా గ్రామంలోని వీధులన్నీ భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నాగేష్ నాయుడు ఉత్సవాలను తిలకించడానికి భక్తులతో పాల్గొన్నారు. శ్రీ శ్రీ మారెమ్మ అవ్వ అమ్మవార్లను అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వై కాపా ప్రజాప్రతినిధులు, వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను కలిసిన కర్నూలు జిల్లా టిడిపి మాజీ అధ్యక్షులు తిక్కారెడ్డి,



ఎమ్మిగనూరు,ఫిబ్రవరి,19 (శ్రీ చక్ర): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునిమర్యాద పూర్వకంగా కలసి కర్నూలు జిల్లా అభివృద్ధి పనులపై, అదేవిధంగా మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి పనులపై జిల్లాలోని జరుగుతున్న పలు రాజకీయ పరిణామాలపై, జిల్లాలోని రైతులు ఎదుర్కొంటున్న పలు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కర్నూలు జిల్లా టిడిపి మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి పలు విషయాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సీఎం చంద్రబాబు నాయుడు స్పందిస్తూ తిక్కా రెడ్డికి త్వరలోనే టిడిపి అధిష్టానం నుండి ఏదో ఒకటి గుడ్ న్యూస్ చెప్పబోతుందని రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.మంత్రాలయం నియోజకవర్గం తిక్కా రెడ్డి ముఖ్య అనుచరుడు ఉరుకుంద ఈరన్న ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెన్న బసప్ప పాల్గొన్నారు.

## విస్తృత తనిఖీలు చేపట్టిన పోలీసులు

కర్నూలు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర): కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారులు, చెక్‌పోస్టులు, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. గురువారం రాత్రి కర్నూలు నగరంలోని 2 వ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో సీఐ నాగరాజరావు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను పరిశీలించి అవసరమైన పత్రాలు తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్‌డ డ్రైవ్ ), ట్రిపుల్ రైడింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. ప్రజలు పోలీస్ శాఖతో సహకరించి, అనుమానాస్పద కార్యకలాపాల పై వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.



# గడువు తీరాక అనధికార నిర్మాణాలపై చర్యలు

### అక్రమ కట్టడాలపై రెడ్ పెయింటింగ్‌తో మార్క్
### మిగిలిన 11 వేల నోటీసులు వెంటనే జారీ చేయండి
### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూలు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర): నగర పరిధిలో అక్రమ లేఅవుట్లు, అనధికార నిర్మాణాలపై లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్‌యస్), బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ (బిపియస్) ల గడువు తీరిన తర్వాత తీసుకునే చర్యలను సంబంధిత వ్యక్తులకు స్పష్టంగా వివరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్, పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందికి సూచించారు. స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సచివాలయాల వారీగా పథకాల దరఖాస్తులు, వాటి స్థితి, నోటీసుల జారీ, తదితర ప్రక్రియల పురోగతిపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. పేద, మధ్య తరగతుల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని సమర్థవంతంగా అమలు చేసే క్రమంలో ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గి తప్పులు చేయరాదని స్పష్టం చేశారు. విధుల్లో తాను ఎప్పుడూ తప్పు చేయనని, చేయమని కూడా చెప్పనని, అదే విధంగా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. ఒత్తిడులకు లోనై పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బిపియస్ పథకం గడువు వచ్చే నెల 11తో ముగుస్తుందని, 20 వేల అనధికార నిర్మాణాలను గుర్తించగా ఇప్పటివరకు కేవలం 9 వేల నోటీసులే జారీ చేయడం సరైంది కాదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే మిగిలిన 11 వేల నోటీసులు జారీ చేయాలని, గుర్తించిన అనధికార నిర్మాణాలపై రెడ్ పెయింట్‌తో "బిపియస్-2025" అని స్పష్టంగా గుర్తులు వేయాలని ఆదేశించారు. ఇకపై తాను క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఎక్కడైనా నోటీసులు జారీ చేయకపోతే సంబంధిత ప్లానింగ్ కార్యదర్శి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌పై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఎల్ఆర్‌యస్‌కు సంబంధించి 2,501 దరఖాస్తుల ద్వారా రూ.11.84 కోట్లు, బిపియస్‌కు సంబంధించి 912 దరఖాస్తుల ద్వారా రూ.1.92 కోట్ల నిధులు నగరపాలకకు జమ అయ్యాయని తెలిపారు. అయితే నగర పరిధిలో దాదాపు 360కు పైగా అనధికార లేఅవుట్లు ఉన్నాయని, వాటిలో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు సమకూర్చుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. నగర ప్రజలు అనధికార లేఅవుట్లు, నిర్మాణాల క్రమబద్ధీకరణ అవసరాన్ని గ్రహించి చట్టబద్ధత పొందేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. సమావేశంలో ఇంచార్జీ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం శ్రీ రాఘవేంద్రుల పట్టాభిషేకం

### -స్వర్ణ మండపం పై పాదుకలకు పుష్పాలు ,ముత్యాలతో, బంగారు నాణాలతో అభిషేకం
### -స్వర్ణ రథం పై రాఘవేంద్ర స్వామి స్వర్ణ ప్రతిమ ఊరేగింపు









మంత్రాలయం ఫిబ్రవరి 19, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రా లయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో శ్రీ రాఘవేంద్ర స్వామి గురు వైభవోత్సవాల లో బాగంగా రెండవ రోజు 405 వ పట్టాభిషేక మహో త్సవం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో గురువారం కమనీయం గా జరిగింది. ఈ సందర్భంగా రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి బృందావనానికి పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. మఠం ప్రాంగణంలోని స్వర్ణ మండపంలో రాఘవేంద్ర స్వామి బంగారు కవచ ప్రతిమను ఉంచి, స్వర్ణ పాదుకలకు వేద పండితులు మంత్రోచ్చరణల వల్లిస్తు భాజ భజంత్రీలు మధ్య భక్తుల హర్ష ధ్వనుల మధ్య ముత్యాలతో బంగారు నాణాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారి స్వర్ణ ప్రతిమను, పాదుకలను స్వర్ణ రథం పై ఉంచి ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతి ఇచ్చి ,భక్తుల హర్ష ధ్వనుల మధ్య బాజాభజంత్రీల మధ్య మఠం ప్రాంగణం చుట్టూ, ప్రహ్లాద రాయలు స్వర్ణ పల్లకిలో ఊరేగించారు. పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు రాఘవేంద్ర స్వామి జీవిత చరిత్ర గురించి భక్తులకు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పతి అవార్డు గ్రహీత రాజా ఎస్ గిరియాచార్యులు, మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, సిబ్బంది వ్యాసరాజాచార్ తదితర మఠం అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# హిందూ సామ్రాజ్య స్థాపకులు చత్రపతి శివాజీ మహారాజ్

### -జెండా ఊపి ఊరేగింపును ప్రారంభించిన..
### -పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు









మంత్రాలయం, ఫిబ్రవరి 19, (శ్రీచక్ర) : హిందూ సామ్రాజ్య స్థాపకులు చత్రపతి శివాజీ మహారాజ్ అని మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు అన్నారు. గురువారం మంత్రాలయం ఆరేకటిక సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు జెండా ఊపి ఊరేగింపును ప్రారంభించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ముఖ ద్వారం ముందు నుంచి రాఘవేంద్ర కూడలి మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు అక్కడ నుంచి సంతమార్కెట్ లో ఏర్పాటు చేసిన సభావేదిక వరకు ఊరేగింపు నిర్వహించారు.అనంతరం శివాజీ మహరాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, మన లక్ష్యాలను సాధించడానికి కష్టపడలన్నారు. శివాజీ మహారాజ్ ఆశయాలను మన జీవితాల్లో అమలు చేస్తూ, గొప్ప పౌరులుగా ఎదగాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అథిదులుగా ఎమ్మిగనూరు ఆరెకటిక సంఘం గౌరవ అధ్యక్షులు ధర్మోజి రావు,గౌరవ సలహాదారు చౌడోజి రావు, అధ్యక్షులు వీర ప్రసాద్ రావు, కోశాధికారి నాగేశ్వరరావు,ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఖాసీంజీ హాజరయ్యారు. కార్యక్రమంలో మంత్రాలయం ఆరెకటిక సంఘం గౌరవ అధ్యక్షులు నరసింహ రావు గౌరవ సలహా దారులు సోమోజి రావు, అధ్యక్షులు రానోజీ రావు, ఉపాధ్యక్షులు భీమోజి రావు,బర్మోజి రావు, ప్రధాన కార్యదర్శి బందోజి రావు, జాయింట్ సెక్రటరీ హుసెంజి రావు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ, కోశాధికారి ఖాసీం రావు,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ హుస్సేని, రవిరావు తదితర ఆరేకటిక సంఘం కుల బంధువులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత :విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు



కర్నూలు, ఫిబ్రవరి 19 (శ్రీచక్ర) : కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడం, అవగాహన పెంపొందించడం మరియు అత్యవసర సమయంలో తక్షణ సహాయం అందించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామాలలో అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నారు. మహిళల పై నేరాలు , సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై చైతన్యం కల్పించారు. శక్తి యాప్ , అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన డయల్ 112 , డయల్ 100 , 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ , పోలీసు సేవల గురించి వివరించారు. మహిళలు , బాలికలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదు చేయడంలో వెనుకాడవద్దని సూచించారు. ఫిర్యాదులపై తక్షణ వే చర్యలు తీసుకుంటామని, మహిళల భద్రతే మా ప్రధాన లక్ష్యం అని పోలీసు అధికారులు హామీ ఇచ్చారు



## వైయస్.షర్మిల.రెడ్డిని..మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా మైనార్టీ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి



మార్కాపురం ఫిబ్రవరి 19( శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోరాజకీయ వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. వైయస్ షర్మిల రెడ్డి చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర సందర్భంగా జిల్లాకు విచ్చేసిన ఆమెను ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. నిన్న నిర్వహించిన సభకు ప్రజల నుంచి మంచి స్పందన లభించగా, ఈరోజు తిరుగు ప్రయాణంలోనూ నాయకులు, కార్యకర్తలు ఆమెకు సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, మైనార్టీ హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని డాక్టర్ మహబూబ్ వలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ రెహనా బాను, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, షేక్ అల్తాఫ్, షేక్ ఖాసిం, షేక్ నాగూర్ భాష తదితర నాయకులు పాల్గొన్నారు

## విదేశీ వద్దు స్వదేశీ వస్తువుల్ని వినియోగించండి. బొంతల



మార్కాపురం ఫిబ్రవరి 19 (శ్రీ చక్ర) మార్కాపురం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మార్కాపురం గల నాలుగు ఐదు వార్డులో తిరిగి స్వదేశీ విదేశీ అనే ప్రోగ్రాం చేస్తూ దాంట్లో భాగంగా స్వదేశీ విదేశీ వస్తువుల గురించి స్వదేశీ వస్తువులే కొనాలి అనే ప్రమాణం చేయి స్తూ ఇక్కడ ఉండే మాన్య ప్రజలకు స్వదేశీ వస్తువులు కొంటే లాభము విదేశీ వస్తువులు కొంటే నష్టము, అనే విషయాల గురించి, మన జాతీయ నాయకురాలు శ్రీ గౌరవనీయులు శాసనాల సరోజిని మేడం గారు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన సీనియర్ నాయకులు బొంతల కృష్ణ గారు అదే విధంగా జిల్లా నాయకులు గౌరవనీయులు అల్లా కుల సుబ్బారావు గారు కామేశ్వరరావు గారు వెంకటేశ్వర్ రెడ్డిగారు అదే విధంగా మార్కాపురం సీనియర్ నాయకులు మాజీ అసెంబ్లీ కన్వీనర్ మెుర్రి బోయిన చిన్నయ్య గారు పాల్గొనడం జరిగింది ధన్యవాదాలు.

## ముస్లిం సోదరులకు రంజాన్ నెల ప్రారంభ.శుభాకాంక్షలు తెలిపిన జంకే



మార్కాపురం ఫిబ్రవరి 19 ( శ్రీ చక్ర)మార్కాపురం రంజాన్ పవిత్ర మాసం మీ జీవితాలలో కొత్త వెలుగు నింపాలని. ఆ అల్లా ఆశీస్సులతో మీ ఇంటిల్లిపాది సుఖ సంతోషాలను వర్ధిల్లాలని కోరుకుంటూ రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు...నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు, ప్రార్ధనలు,ఖురాన్ పఠనంతో గడిపే ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ నెల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు. తెలిపిన మాజీ ఎమ్మెల్యే మరియు వైసిపి నెల్లూరు జిల్లా పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకటరెడ్డి

## లెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ను మర్యాదపూర్వక కలిసిన టీడీపీ పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షుడు.కందుల రామిరెడ్డి



మార్కాపురం ఫిబ్రవరి 19 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నూతనంగా ఆధునికరించిన కార్యాలయం నందు ఇంచార్జ్ కలెక్టర్ రాజబాబును తన్ చాంబర్లో, మరియు జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు ను తన చాంబర్లో మార్కాపురం టీడీపీ పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షుడు కందుల రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలవ పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు.

## వైయస్ షర్మిల రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన ఉమ్మడి ప్రకాశం జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రెహనా భాను



మార్కాపురం ఫిబ్రవరి 19 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలమ్మ రచ్చబండ కార్యక్రమం భాగంగా మార్గమధ్యమైన మార్కాపురంలో వచ్చిన సందర్భంగా. ఉమ్మడి ప్రకాశం జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రిహానా భాను షర్మిలా రెడ్డికి వినతి పత్రం అందజేశారు నూతనంగా ఏర్పడిన జిల్లాలో మహిళలకు ప్రత్యేకంగా పరిశ్రమలు మరియు ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా చూడాలని. అడవి ప్రాంతమైనం దున వ్యవసాయం తక్కువగా ఉంది కనుక చేతి వృత్తుల పనులకు అవకాశం లేనందున ప్రత్యేకమైన పరిశ్రమలు కల్పించాలని. ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి మీ వంతుగా సమస్యలపై గలం ఇవ్వాలనిగత ప్రభుత్వాలలో ఒంటరి మహిళ పింఛన్లు 35 ఏళ్ల అధికారంలోకి వచ్చిన ప్రతిసారి వయసును పెంచుతూ ఒంటరి మహిళలకు తీరని అన్యాయం జరుగుతుందనికూటమి ప్రభుత్వానికి నిలదీసే ప్రత్యేకతదృష్టి పెట్టాలనిప్రభుత్వంపై ఒత్తిడితేవాలనిఅలాగేమార్కాపురం. జిల్లానువెనుకబడ్డప్రాంతంగాప్రకటించాలని. ప్రత్యేకప్యాకేజీఇవ్వాలని ప్రభుత్వం. పైఒత్తిడితేవాలని. రాష్ట్రఅధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి కిమార్కాపురం జిల్లా మహిళలకు ప్రత్యేకత జీవన ఉపాధి కల్పించే విధంగా కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలని ఈ సందర్భంగా రెహనా భాను అన్నారు

## రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించినజిల్లా కలెక్టర్ రాజబాబు జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు



మార్కాపురం ఫిబ్రవరి 19.. శ్రీ చక్ర)మార్కాపురం రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా రాక నేపధ్యంలో అత్యంత పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు: మార్కాపురం జిల్లా ఎస్పీ శ్వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఈనెల 25వ తేదీన దోర్నాల మండలంలోని సొరంగాల నుంచి సాగర్ జలాశయానికి నీటిని తరలించేఫీడర్కెనాల్కుంకుస్థాపనకార్యక్రమంజరగను న్ననేపథ్యం లోగంటావానిపల్లి, కొత్తూరు గ్రామాల్లో ముందస్తు భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఐఏఎస్, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్ఛార్జి ఎరిక్షన్ బాబు మరియు జిల్లా అధికారులు పరిశీలించారు. ఈనెల 25వ తేదీన దోర్నాల మండలంలో జరగనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేసి, ఎలాంటి లోపాలు లేకుండా సమగ్రంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గారు అధికారులను ఆదేశించారు .కొత్తూరులోని హెలిప్యాడ్ ప్రదేశం, సభ వేదిక, పార్కింగ్ ప్రాంతాలను, సీఎం కాన్వాయ్ రూట్ మరియు చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ గారు వీఐపీల వాహనాల రాక,సభా వేదిక ఏర్పాటు ప్రదేశం, పార్కింగ్ ఏరియా, సీఎం ప్రవేశం, నిష్క్రమణ స్థలాలను, హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ఉన్న రూట్ ను, క్షుణ్ణంగా పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, వెలిగొండ ప్రాజెక్టు ఎస్.సి అభుత్ ఆలీ, మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, వై.పాలెం ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ఇ.ఇ సుబ్బారెడ్డి, వెలుగొండ ప్రాజెక్టు, రెవెన్యూ, ఆర్ అండ్ బి, శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో కొనసాగిన సహకార ఉద్యోగుల సమ్మె!తెరుచుకోని సొసైటీలు.




కాజులూరు, ఫిబ్రవరి 19( శ్రీచక్ర) రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జేఏసీ పిలుపుమేరకు గొల్లపాలెం బ్రాంచ్ నందు సహకార సంఘాల ఉద్యోగుల ఆందోళన కార్యక్రమం చేపట్టారు . ఈమేరకు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సహకార ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం కూడా కొన సాగడంతో నాల్గవ రోజుకు చేరింది. దీంతో గొల్లపాలెం సహకార బ్యాంకు పరిధిలో సహకారం సంఘాల ఉద్యోగులు నిరవధిక సమ్మెలో పాల్గొన్న సందర్భంగా ఆయా సొసైటీలు మూతపడ్డాయి. సహకార ఉద్యోగులు, సిబ్బంది



సీఈఓ లు గొల్లపాలెం బ్రాంచి ఎదుట పెద్ద ఎత్తున నిరసన తెలియజేసి రిలే దీక్ష చేపట్టారు. సహకార శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్, సహకార శాఖ మంత్రి సహకార ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు స్పందించాలని ఈశమసందర్భంగా తమ నిరసన వ్యక్తం చేశారు.కాజులూరు మండల పరిధిలో అన్ని సొసైటీలు స్వచ్ఛందంగా మూసివేసి బందు పాటించారు. ఈ కార్యక్రమంలోయూనియన్ డైరెక్టర్ జి .అప్పలరాజు సంఘ సీఈఓ లు వి.వెంకటసుబ్బారావు సి హెచ్. మూలరెడ్డి కొండమూరి వెంకటనరేష్ జి. శ్రీరాములు వి. శ్రీరామచంద్రరావు కె. త్రిమూర్తులు కె. వెంకటేశ్వరావు పి. శ్రీనివాస్ సి హెచ్. స్వాతికుమార్ సంఘ సిబ్బంది. రామనాయుడు, శ్రీను, కాశీ, సిద్దు, సతీష్, సురేష్, మణికంఠ, కుమారి, సుబ్బలక్ష్మి, రమణమ్మ, శ్రీనివాస్, కొండ, తదితరులు పాల్గొన్నారు.

## రావూరి వారి వివాహా మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యేలు అన్నా జంకే



మార్కాపురం ఫిబ్రవరి 19 (శ్రీ చక్ర)మార్కాపురం కొనకనమిట్ల మండలం నాగంపల్లి గ్రామంలో రావూరి ప్రసంగి,కళావతి గార్ల కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరుఅయినూతనవధూవరులు అయినమేరీ కుమారి,సీయోను గార్లను ఆశీర్వదించిన గిద్దలూరుమాజిశాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గారు మరియు మార్కాపురంమాజిశాసనసభ్యులు జంకే వెంకటరెడ్డి గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రవాణా శాఖ అధికారిగా టివి నాగలక్ష్మి




మార్కాపురం. ఫిబ్రవరి 19 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి గా టివి నాగలక్ష్మి గురువారం సాయంత్రం తన కార్యాలయం లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతోమాట్లాడుతూ వాహనదారులం దరూ తప్పని సరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టూ వీలర్స్పైప్రయాణించేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ హెల్మెట్ధరించాలనిసూచించారు. అలాగే పరిధికిమించి వేగం వెళ్లకూడ దని అన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తేఫెనాల్టీతోపాటు లైసెన్ కూడా రద్దు చేస్తామని కూడా ఆమె హెచ్చరించారు.

## ద్రాక్షారామంలో బిజేపి శ్రేణులు ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు





రామచంద్రపురం, ఫిబ్రవరి 19( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు అనకాపల్లి బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు,రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చ కార్యదర్శి, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు వాద్రేవు వెంకటరావు తదితర బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఛత్రపతి శివాజీ మహారాజ్ సనాతన ధర్మం కోసం చేసిన సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ గోవధ యదేచ్ఛగా కొనసాగుతున్న ఆ రోజుల్లో ఛత్రపతి శివాజీ గోవులను రక్షించి, హిందూ దేవాలయలపై దాడుల నుండి ఆలయాలను పరిరక్షించారని, ప్రతీ స్త్రీని తల్లిగా భావించి సౌభాగ్య వస్తువులు బహుకరించి గౌరవవించేవారని శివాజీనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నేత వాసంశెట్టి రాజేశ్వరి, ఓ.బి.సి.నాయ కులు ఇంధన సత్యనారాయణ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మోడరన్ జెఈఈ ర్యాంకర్స్, తల్లిదండ్రులతో ప్రత్యేక సమీక్షా సమావేశం

రామచంద్రపురం, ఫిబ్రవరి 19( శ్రీచక్ర)సోమవారం ప్రకటించిన ప్రతిష్టాత్మక జేఈఈ ఫలితాలలో మోడరన్ జి. ఆర్. సి.జూనియర్ కాలేజీ విద్యార్థులు 20 మంది అత్యుత్తమ పర్సంటైల్ సాధించి జేఈఈ అడ్వాన్స్ కి అర్హత సాధించిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో గురువారం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో, అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు ఆధ్వర్యంలో జేఈఈ ర్యాంకర్స్, వారి తల్లిదండ్రులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే సెషన్ -2 కి ప్రిపరేషన్ విధానంతో పాటు, అడ్వాన్స్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసే ప్రక్రియ కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు ఈసంధర్భంగా జి.వి.రావు పేర్కొన్నారు. సెషన్ 2 లో మరింత అత్యుత్తమ పర్సంటైల్ సాధించే దిశగా ఇప్పటికే పటిష్ట ప్రణాళిక సిద్ధం చేసినట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు స్పందిస్తూ తమ చిన్నారులకు కేవలం నామమాత్రపు ప్రోగ్రాం ఫీజు చెల్లించామని, జెఈఈ లో ఊహించని ఘన విజయం దక్కేలా మోడరన్ జూనియర్ కాలేజీ అధ్యాపక బృందం విశేషమైన కృషి చేసిందని కొనియాడారు. లక్ష్య సాధనకు లక్షల ఫీజు ప్రామాణికం కాదని మోడరన్ జూనియర్ కాలేజీ మరోసారి రుజువు చేసిందని పేరెంట్స్ అభినందించారు.



# అర్థం కానీ పవన్ వ్యూహం



కాకినాడ, ఫిబ్రవరి 19,జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి వచ్చి తన గ్రాఫ్ తగ్గించుకుంటున్నట్లే కనపడుతుంది. ప్రశ్నించాలని రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కల్యాణ్ ఆయన ప్రశ్నించడమే మానేశారని సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం జగన్ ఓటమి కోసమే పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారా? లేక ఆయన ముఖ్యమంత్రి కావడానికి వచ్చారా? అని జనసైనికులే ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలోనూ పవన్ కల్యాణ్ పై ఇంతకు ముందు ఫైర్ కనిపించడం లేదని పోస్టు చేస్తున్న వీడియోలు ఇందుకు నిదర్శనం. పార్టీ నేతల నుంచి అభిమానుల వరకూ పవన్ కల్యాణ్ వ్యూహం ఎవరికీ అర్థం కాకుండా ఉంది. మరొకవైపు జగన్ ను ఓడించాలంటే మనం సీట్లు త్యాగం చేయాల్సిందేనని ఇప్పటి నుంచే చెబుతున్న హితోక్తులు కూడా వారిని కలవరపెడుతున్నాయి.జగన్ ను ఓడించడానికి అయితే రాజకీయాల్లోకి రావడం ఎందుకన్న ప్రశ్న కాపు సామాజికవర్గం నుంచి వస్తుంది. తొలిసారి కాపు సామాజికవర్గం నుంచి ఒక వ్యక్తి ముఖ్యమంత్రి అయితే చూడాలనుకున్నామని, కానీ పవన్ కల్యాణ్ మాటలను చూస్తుంటే ఆయన ఎప్పటికీ సీఎం పదవి కోరుకోవడం లేదని అర్థమవుతుందన్న అభిప్రాయం ఎక్కువ మందిలో వినిపిస్తుంది. మరొకవైపు కాపు సామాజికవర్గం సమస్యలపై కూడా ఆయన మాట్లాడకపోవడాన్ని వారు తప్పుపడుతున్నారు. కాపు రిజ్వేషన్లు అమలు చేయించడం, కాపు కార్పొరేషన్ కు నిధులు కేటాయించి పేదలైన కాపు కుటుంబాలను ఆదుకునే పనికి కూడా పవన్ కల్యాణ్ చేపట్టడం లేదన్న విమర్శలున్నాయిఈ నేపథ్యంలో క్రమేపీ పవన్ కల్యాణ్ గ్రాఫ్ ఇటు కాపు సామాజికవర్గంలోనూ అటు పార్టీ క్యాడర్ లోనూ పోతుంది. మరొకవైపు ఆయన సినీ అభిమానులు మాత్రం చెక్కు చెదరకుండా ఉన్నారు. నియోజకవర్గాల్లో తమకు విలువ లేకుండా చేస్తున్నారని చెప్పినా పవన్ వినిపించుకోవడం లేదని, తాము తమ బాధలను ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని జనసేన ద్వితీయ శ్రేణి నేతలు కూడా ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే జనసేనలో చాలా మంది సైలెంట్ అయ్యారు. పవన్ కల్యాణ్ వ్యూహం తమకు అర్థమయిందని, కేవలం జగన్ ఓడించడానికి మాత్రమే రాజకీయాల్లోకి వచ్చారని, తాను ముఖ్యమంత్రి కావడానికి రాలేదన్నది స్పష్టంగా కనిపిస్తుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. కానీ పవన్ కల్యాణ్ ను అభిమానించే వారు మాత్రం ఆయన ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశ్యంతోనే అనుభజ్ఞుడైన చంద్రబాబుకు మద్దతిస్తున్నారని, అందుకే తగ్గుతున్నారని అంటున్నారు.

## పిల్లలను వదిలేసి... ప్రియుడు దగ్గరకు వెళ్లి

తిరుపతి, ఫిబ్రవరి 19, సోషల్ మీడియా పరిచయాలు ఎలాంటి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయో మనం రోజూ చూస్తూనే ఉన్నాం. అనైతిక సంబంధాలు, అసాంఘిక పనులకు సోషల్ మీడియాను మాధ్యమంగా వాడుకుంటున్నారు కొందరు. తాజాగా సోషల్ మీడియా పరిచయం ఓ వివాహితను దారి తప్పేలా చేసింది. పెళ్లై, పిల్లలున్న వివాహిత సోషల్ మీడియా మాయలో పడింది. ఏపీలో పరిచయం అయిన వ్యక్తిని నమ్మి.. అతని ప్రేమలో మునిగిపోయింది. కానీ ఆ నమ్మకంలో చేసిన తప్పు.. చివరకు చేదు అనుభవాన్ని మిగిల్చింది. వివరాల్లోకి వెళ్తే.. జార్ఖండ్‌కు చెందిన 30 ఏళ్ల వివాహితకు ఇన్ స్టాగ్రామ్‌లో ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఇద్దరు గంటల కొద్దీ చాటింగ్‌లో మునిగితేలారు. ఆపై ఆడియో, వీడియో కాల్స్ కూడా నడిచాయి. వారిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. తనను ధనవంతుడిగా, అనుభవం ఉన్న వ్యాపారవేత్తగా పరిచయం చేసుకున్న ఆ వ్యక్తి మాటలను ఆమె పూర్తిగా నమ్మేసింది. భర్త, ముగ్గురు చిన్నారులను వదిలి.. ఇన్‌స్టాగ్రామ్ ప్రియుడితో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ఆ మహిళ ఇంటి నుంచి పారిపోయి ఏపీ చేరుకుంది. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో తన ఆన్ లైన్ ప్రియుడ్ని కలుసుకుంది. అయితే అక్కడే అసలు నిజం బయటపడింది. తనను ధనవంతుడు అని చెప్పుకున్న వ్యక్తి వాస్తవానికి దినసరి కూలీగా పనిచేస్తున్నాడని తెలిసి ఆమె షాక్ గురైంది. తాను మోసపోయానని గ్రహించి తీవ్ర నిరాశకు లోనైంది.. ఇంతలో ఆమె కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఫోన్ సిగ్నల్, సోషల్ మీడియా వివరాల ఆధారంగా ఆమె ఉన్న ప్రదేశాన్ని గుర్తించారు. పోలీసుల జోక్యంతో మహిళను సురక్షితంగా తీసుకువచ్చారు. తల్లిదండ్రులు, బంధువులు కలిసి ఆమెకు నచ్చజెప్పడంతో చివరకు తిరిగి తన కుటుంబం వద్దకు చేరింది.ఈ ఘటనలో విశేషం ఏమిటంటే భార్య దారి తప్పినా.. భర్త మంచి మనసుతో తిరిగి ఆమెను ఏలుకునేందుకు అంగీకరించాడు. కుటుంబం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం మరో అవకాశాన్ని ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. టెక్నాలజీ దూరాలను దగ్గర చేస్తుంది. కానీ మరోవైపు చెడు సావాసాలను కూడా పరిచయం చేస్తుంది. అందుకే అప్రమత్తత అవసరం అని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## మున్సిపల్ పోరు కు రెడీ

ఒంగోలు, ఫిబ్రవరి 19, కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగుదేశం పార్టీ అధినేత స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. తెలంగాణలో అధికార పార్టీ కాంగ్రెస్ రెండేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో విజయం సాధించడంతో ఇక కూటమి ప్రభుత్వం కూడా లోకల్ బాడీ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలను సాధించడంలో ఎలాంటి సందేహాలు లేవన్నది నాయకత్వానికి స్పష్టమయింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుండటం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవుతుండటంతో ఇక కూటమి ప్రభుత్వం కూడా త్వరలోనే దీనికి సంబంధించి గ్రీన్ సిగ్నల్ సమయంలో కంటే తర్వాత పోలింగ్ జరపడం మంచిదని భావిస్తున్నట్లు సమాచారం. ఎండాకాలంలో ఓటింగ్ శాతం పై ప్రభావం పడుతుందని, అలాగే కొన్ని ఇబ్బందులు కూడా తలెత్తే అవకాశముందన్న అంచనాలో ఉంది.ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు దీనికి సంబంధించిసూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలిసింది. జులై నెలలో అయితే కొంత ఎండల తీవ్రత తగ్గుతుందని భావిస్తున్నారు. లేదంటే ఆగస్టులోనైనా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి ప్రభుత్వం సిద్ధమన్న సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి


# ఏపీలో వెల్త్ ఫండ్స్

విజయవాడ, ఫిబ్రవరి 19, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. అప్పులు ఆంధ్రప్రదేశ్ అని పేరు తెచ్చుకున్న రాష్ట్రాన్ని సంపన్న ఆంధ్రప్రదేశ్‌గా మార్చడానికి ఒక భారీ ఆర్థిక ప్రయోగం మొదలైంది. అదే ఆంధ్రప్రదేశ్ వెల్త్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్టు 2026-27 బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రతిపాదించారు.ఓ నిధి ఏర్పాటుకు అధికారికంగా పచ్చజెండా ఊపారు. ఇది కేవలం ఒక ప్రభుత్వం సంస్థ కాదని, రాబోయే తరాల భవిష్యత్‌ను బంగారు మయం చేసే ఆర్థిక యంత్రమని ప్రభుత్వం చెబుతోంది. మనం ఇంట్లో ఉన్న అదనపు డబ్బును లేదా బంగారాన్ని ఎలాగైతే బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తామో లేదా భూమిని కొని దాని మీద వచ్చే ఆదాయంతో మరిన్ని ఆస్తులు కొనే ప్రయత్నం చేస్తామో ప్రభుత్వం అలాంటి ప్రయత్నమే చేస్తుంది. ప్రభుత్వం దగ్గర ఉన్న కొన్ని ఆస్తులను కేవలం ఖాళీగా ఉంచకుండా వాటిని ఆదాయం ఇచ్చే వనరులుగా మార్చుకుంటుంది. వాటిని ఈ వెల్త్‌ఫండ్స్‌లో జమ చేస్తుంది. ప్రపంచంలో నార్వే, సింగపూర్ వంటి దేశాలు ఇలాంటి సోవర్నిటీ వెల్త్ ఫండ్ ఏర్పాటు చేసి నేడు ప్రపంచంలోనే అత్యంత ధనవంత దేశాలుగా ఎదిగాయి. భారత్ దేశంలో ఒక రాష్ట్ర స్థాయిలో ఇలాంటి ప్రయోగం జరగడం ఇదే మొదటిసారి.2024లో చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ వంటి ఆదాయం వచ్చే నగరం లేకపోవడంతో అప్పులు పెరిగిపోయాయి. ప్రస్తుతం ఆ అప్పులు 12 నుంచి 1 లక్ష కోట్లు వరకు ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఏపీ కడుతున్న వడ్డీలే యాభై వేల కోట్లకుపైగా ఉంటోంది. కేవలం ప్రజల మీద పన్నులు వేయడం ద్వారా లేదా మళ్లీ అప్పులు చేయడం ద్వారా ఈ పరిస్థితి మార్చలేమని ప్రభుత్వం గుర్తించింది. అందుకే సంపద సృష్టి అనే మంత్రాన్ని జపిస్తోంది. ప్రభుత్వం వద్ద ఉన్న వనరులను తెలివిగా వాడుకొని ఆస్తులను అమ్మకుండానే ఆదాయం సంపాదించడం ఏకైక మార్గమని వెల్త్ ఫండ్‌ను తెరపైకి తెచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు 2047 నాటికి అంటే భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు నిండే నాటికి ఏపీని అగ్ర రాష్ట్రాల జాబితాలో చూడాలని అనుకుంటున్నారు. అందుకు తగ్గట్టుగానే ఈ ఫండ్‌ను క్రియేట్ చేస్తున్నారు. దీని వల్ల ప్రతి ఆంధ్రప్రదేశ్‌లో ఉండే వ్యక్తి ఆదాయం జాతీయ సగటు కంటే మూడు రెట్లు పెరుగుతుందని చెబుతున్నారు. పేదరికాన్ని జీరోకు వస్తుందని లెక్కలు వేస్తున్నారు. అమరావతి, పోలవరం వంటి మెగా ప్రాజెక్టులకు నిధుల కొరత కూడా ఉండబోదని వివరిస్తున్నారు. డబ్బులు లేని రాష్ట్రంలో ఈ ఫండ్‌లో డబ్బులు ఎలా పెడుతుందని అనుమానం చాలా మందికి ఉంటుంది. ఇక్కడే అసలైన ట్విస్ట్ ఉంది. ప్రభుత్వం ఈ నిధిలో నగదు కంటే ఎక్కువగా ఆస్తులను పెట్టుబడిగా పెట్టనుంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ చేతిలో మూడు నుంచి నాలుగు లక్షల ఎకరాల భూమి ఉంది. దీని విలువ మార్కెట్‌లో పది నుంచి 15 లక్షల కోట్లు ఉంటుంది. ఈ భూములను డెవలప్ చేసి లీజుకు ఇస్తే ఆదాయం వస్తుంది. ఏపీఎస్ఆర్టీసీ, జెన్కో వంటి సంస్థల్లో ఉన్న వాటాలను తెలివిగా వాడుకోవాలని చూస్తోంది. సముద్ర తీరంలోని ఇసుక, ఆయిల్, గ్యాస్ నిక్షేపాల నుంచే ఆదాయాన్ని ఫండ్‌కు తరలిస్తారు. విదేశాల్లో ఉన్న తెలుగువారు, రాష్ట్రంలో ఉన్న వ్యాపారవేత్తలు ఇతర ఉన్నత వర్గాలు దీనికి ఫండ్ ఇచ్చేలా ప్రోత్సహిస్తారు. ఇప్పటికే దీనికి ప్రారంభ పెట్టుబడిగా 100 కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రభుత్వ కేటాయించింది.

నార్వే దగ్గర ఆయిల్ ద్వారా వచ్చిన డబ్బుతో ఒక ఫండ్ ఏర్పాటు చేశారు. ఈ రోజు ఆ ఫండ్ విలువ సుమారు .1.7 ట్రిలియన్‌లు అంటే 140లక్షల కోట్లు. నార్వేలో ప్రతి పౌరుడి పేరు మీద కొన్ని కోట్ల రూపాయలు సంపద ఉంది. అక్కడ ప్రజలు ఉచిత విద్య, వైద్యం ఈ ఫండ్ ద్వారానే అందుతుంది. 1974లో సింగపూర్ ప్రభుత్వం తన కంపెనీలను నిర్వహించడానికి టెమాసెక్ అనే సంస్థను పెట్టింది. చంద్రబాబు ఈ మోడల్‌ను చాలా ఇష్టపడతారు. సింగపూర్ ఎయిర్‌లైన్స్, డీబీఎస్ బ్యాంకు వంటివన్నీ ఈ ఫండ్ లాభాలతోనే నడుస్తున్నాయి. అందుకే సింగపూర్ వెళ్లినప్పుడు అక్కడి నిపుణులతో చర్చిస్తారు. ఆంధ్రప్రదేశ్ వెల్త్ ఫండ్ ఏర్పాటుతో సామాన్యుడికి ఎలాంటి ప్రయోజనం ఉంటుందనే అనుమానం చాలా మందిలో ఉంటుంది. అయితే ప్రభుత్వం తన ఆస్తుల ద్వారా ఆదాయం సంపాదిస్తే, సామాన్యుడిపై పన్నుల భారం తగ్గుతుంది. వెల్త్ ఫండ్ ద్వారా ఇండస్ట్రియల్ పార్కులు, టెక్ పార్కులు వస్తే ఉద్యోగాలు లభిస్తాయి. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం అప్పు చేయకుండానే ఈ ఫండ్ లాభాల నుంచి ఖర్చు చేస్తుంది. భవిష్యత్‌లో ఈ ఫండ్ చ్చే లాభాల నుంచే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందివచ్చు. వెల్త్‌ఫండ్ అనేది ఒక సూపర్ కంపెనీలా ఉంటుంది. దీనిలో మొదటిగా ప్రభుత్వం తన భూములను, ఇతర వనరులను మ్యాపింగ్ చేస్తుంది. ఆ తర్వాత ఆ భూమిలో ఏం చేస్తే లాభమో చూస్తారు. అంటే ఒక ప్రాంతంలో పాడైపోయిన ప్రభుత్వం భవనం ఉంటే, అందులో కార్యకలాపాలు జరగపోతే దాన్ని పడగొట్టి పెద్ద షాపింగ్ మాల్‌కో, ఐటీ ఆఫీస్‌కో అద్దెకు ఇస్తారు. దీని వల్ల ప్రభుత్వం వద్దే భూమి ఉంటుంది. కానీ అద్దె మాత్రం ఈ ఫండ్‌లో జమ అవుతుంది. ఇదే అసె? మానిటైజేషన్ అంటారు. ప్రభుత్వ భూములు ప్రైవేటు వాళ్లకు దారాదత్తం చేస్తారనే అపవాదు ప్రభుత్వానికి వస్తుంది. ప్రజలకు అర్థం కాకుంటే అధికార పార్టీకి ప్రమాదం. ప్రభుత్వ భూములు అమ్మడం కాదు వాటిని అద్దెకు ఇవ్వడం ద్వారా ఆదాయం వస్తుందనే భావన వారికి చేరవేయాలి. ప్రభుత్వం మారినప్పుడల్లా ఈ ఫండ్ పాలసీలు మారకుండా ఉండేందుకు గ్లోబల్ ఎక్స్‌పర్ట్స్‌తో ఒక స్వతంత్ర బోర్డు ఏర్పాటు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# వైసీపీ సెల్ఫ్ గోల్

నెల్లూరు, ఫిబ్రవరి 19,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆరోపణలు, ప్రత్యారోపణలు కొత్తేమీ కాదు. కానీ, ఆధారాలు లేకుండా చేసే విమర్శలు ఒక్కోసారి బూమరాంగ్ అయి ఎదుటిపక్షానికి ఆయుధంగా మారుతుంటాయి. తాజాగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శ్రీలంక పర్యటన విషయంలో వైసీపీ చేసిన ఆరోపణలు ఇప్పుడు ఆ పార్టీకే ఇబ్బందికరంగా మారాయి. వ్యక్తిగత పర్యటనను ప్రభుత్వ ఖర్చుగా చిత్రీకరించే ప్రయత్నం చేయబోయి, వైసీపీ మరోసారి రాజకీయంగా 'సెల్ఫ్ గోల్' వేసుకుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.భారత్ ? పాకిస్థాన్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించేందుకు నారా లోకేశ్ శ్రీలంక వెళ్లారు. దీనిపై వైసీపీ సోషల్ మీడియా వింగ్, ఆ పార్టీ అనుబంధ మీడియా సంస్థలు పెద్ద ఎత్తున ప్రచారాన్ని మొదలుపెట్టాయి. మంత్రి హోదాలో ఉన్న లోకేశ్, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ విదేశాల్లో విలాసాలు చేస్తున్నారని, విమాన ప్రయాణాల నుండి మ్యాచ్ టికెట్ల వరకు అన్నీ ప్రభుత్వ ఖజానా నుంచే చెల్లించారని ఆరోపించారు. గతంలో ఆయన విదేశీ పర్యటనలపై చేసిన విమర్శలనే ఇప్పుడు కూడా కొనసాగించే ప్రయత్నం చేశారు.వైసీపీ ఆరోపణలపై లోకేశ్ తనదైన శైలిలో స్పందించారు. కేవలం ఖండించడమే కాకుండా, నేరుగా వైఎస్ జగన్‌ను ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "ఫ్లైట్ టికెట్టూ నాదే.. మ్యాచ్ టికెట్టూ నాదే.. నా డుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా?" అంటూ రాయలసీమ యాసలో ఆయన ఇచ్చిన కౌంటర్ నెట్టింట వైరల్ అయ్యింది. తన వ్యక్తిగత పర్యటనలకు సంబంధించిన ఖర్చులను తనే భరించుకున్నానని, ఇందులో ప్రభుత్వానికి కానీ, ప్రజలకు కానీ సంబంధం లేదని స్పష్టం చేశారు.



ఒక మంత్రిగా తన వ్యక్తిగత సమయాన్ని గడిపే హక్కు తనకు ఉందని, దానికి కూడా రాజకీయ రంగు పూయడం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని విమర్శించారు.కేవలం లోకేశ్ వ్యక్తిగత స్పందనకే పరిమితం కాకుండా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ విషయంలో అధికారికంగా 'ఫ్యాక్ట్ చెక్' విడుదల చేసింది. లోకేశ్ శ్రీలంక పర్యటన కోసం ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదని స్పష్టం చేసింది. సాధారణంగా మంత్రులు విదేశాలకు వెళ్లేటప్పుడు అనుసరించాల్సిన ప్రోటోకాల్, భద్రతాపరమైన అనుమతులు తప్ప, ఆర్థికంగా ఎటువంటి భారమూ ప్రభుత్వంపై పడలేదని ఆధారాలతో సహా వివరించింది.గతంలో కూడా లోకేశ్ విదేశీ పర్యటనలపై ఇలాంటి ఆరోపణలే చేసింది వైసీపీ. అప్పట్లో ఆయన పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లినా, వ్యక్తిగత పర్యటనలని ప్రచారం చేసింది. అయితే, ఇప్పుడు పరిస్థితి మారింది. కేవలం బురదజల్లే ఉద్దేశంతో చేసే ఆరోపణలు ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోతున్నాయి. ప్రతి చిన్న విషయాన్ని వివాదం చేయడం వల్ల ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. వైసీపీ ఆరోపణలు చేసిన వెంటనే, కూటమి మద్దతుదారులు పాత రికార్డులను, ఖర్చుల వివరాలను బయటపెడుతుండటంతో వైసీపీ సోషల్ మీడియా వింగ్ డిఫెన్స్‌లో పడిపోతోంది.రాజకీయాల్లో విమర్శలు ప్రతిపక్షాల హక్కు. కానీ, ఆ విమర్శలు వాస్తవాలకు దగ్గరగా ఉన్నప్పుడేవాటికి విలువ ఉంటుంది. లోకేశ్ క్రికెట్ మ్యాచ్ పర్యటనపై వైసీపీ చేసిన రగడ, చివరికి ఆయన వ్యక్తిగత స్వేచ్ఛను ప్రశ్నించినట్లుగా మారి, ప్రజల్లో వైసీపీపై ప్రతికూలత పెరిగేలా చేసింది. తప్పుడు ప్రచారాలతో ప్రత్యర్థిని ఇరుకున పెట్టాలనుకున్న వైసీపీ, తానే బొక్కబోర్లా పడటం ఈ ఎపిసోడ్ ద్వారా మరోసారి స్పష్టమైంది.

# తిరుమలలో స్మార్ట్ షూ ట్రాకింగ్

తిరుమల, ఫిబ్రవరి 19, ఏడుకొండల వాడి చెంతకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఖీఖీ కోడ్ ఆధారిత పాదరక్షల ట్రాకింగ్ అండ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ అద్భుత ఫలితాలను ఇస్తోంది. గత ఆరు నెలల్లోనే సుమారు 8.45 లక్షలకు పైగా పాదరక్షల లావాదేవీలను ఈ విధానం ద్వారా సమర్థవంతంగా నిర్వహించారు. భక్తులు తమ పాదరక్షలను భద్రపరుచుకోవడంలో గతంలో ఎదుర్కొన్న గందరగోళానికి ఈ ఆధునిక సాంకేతికత చెక్ పెట్టింది.2025 సెప్టెంబర్ నుండి 2026 ఫిబ్రవరి 15 వరకు ఈ స్మార్ట్ విధానం ద్వారా మొత్తం 4,24,047 పాదరక్షలను భక్తులు దర్శనానికి వెళ్తూ భద్ర పరుచుకోగా.. అందులో ××4,21,769 జతలను అత్యంత సురక్షితంగా తిరిగి అందజేశారు. అంటే సేకరించిన వాటిలో దాదాపు 99 శాతం విజయవంతంగా పంపిణీ కావడం ఈ వ్యవస్థ పనితీరుకు అద్దం పడుతోంది. కేవలం ఫిబ్రవరి మొదటి 15 రోజుల్లోనే 1.35 లక్షల లావాదేవీలు జరగడం ఈ వ్యవస్థ పట్ల భక్తులకున్న నమ్మకాన్ని తెలియజేస్తోంది. తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో పీఏసీ-5 కేంద్రం అత్యధికంగా 1.38 లక్షల పాదరక్షల నిర్వహణతో అగ్రస్థానంలో నిలిచింది. రామ్ భగీచా వద్ద 76,556, కృష్ణ తేజ సర్కిల్ వద్ద 56,019, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం వద్ద 55,238, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద 53,250, ఏటీజీహెచ్ వద్ద 44,714 జతల చెప్పులను భక్తులకు సురక్షితంగా అందచేశారు. పై కేంద్రాల్లో పాదరక్షలు తప్పిపోయే అవకాశం లేకుండా టెక్నాలజీ సాయంతో భక్తులకు వేగంగా సేవలు అందుతున్నాయి.గతంలో రద్దీ ప్రాంతాల్లో పాదరక్షలు అస్తవ్యస్తంగా పడి ఉండటం వల్ల భక్తులు పడే ఇబ్బందులను గమనించిన టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి ఈ వినూత్న పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ సహకారంతో, డిప్యూటీ ఈవో శ్రీ సోమన్నారాయణ పర్యవేక్షణలో ఈ ప్రాజెక్ట్ భక్తులకు చేరువైంది. భక్తుల నుంచి ఈ విధానంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతుండటంతో, త్వరలో కల్యాణకట్ట, బేడి ఆంజనేయస్వామి ఆలయం, ఏటీసీ సర్కిల్ వద్ద మరో మూడు నూతన కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు

## కలెక్షన్ కింగ్ అరెస్ట్ కు రంగం సిద్ధం

తిరుపతి, ఫిబ్రవరి 19 కొంతకాలంగా సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా లో మోహన్ బాబ యూనివర్సిటీ) గురించి వస్తున్న కథనాలు మొత్తం మనం చూస్తూనే ఉన్నాం. విద్యార్థుల వద్ద ఇష్టమొచ్చినట్టు డబ్బులు వసూలు చేస్తున్నారని, అలా అక్రమంగా పాతిక కోట్ల రూపాయిల వరకు వసూలు చేశారని, ఆ డబ్బులు మొత్తం తిరిగి విద్యార్థులకు ఇచ్చేయాలంటూ ప్రభుత్వం సైతం ఆర్డర్లు ఇవ్వడం, మోహన్ బాబు యూనివర్సిటీ నుండి ఎలాంటి రెస్పాన్స్ రాకపోవడం, విద్యార్థులు ప్రతీ రోజు ధర్నాలు చేయడం, విద్యార్థి సంఘాలు కూడా మద్దతుగా నిల్చి మోహన్ బాబు యూనివర్సిటీ ఎదుట నిరసన కార్యక్రమాలు చేయడం, ఇలా చాలానే గడిచిన కొద్దిరోజుల నుండి జరుగుతూనే ఉన్నాయి. అయితే విద్యార్థి సంఘాల నాయకులను మోహన్ బాబు బౌన్సర్లు క్డినాప్ చేసి, అతని ఫార్మ్ హౌస్ లో దాచారని , అందుకు సంబంధించిన విజువల్స్ తో సహా కోర్టు కి సమర్పించారు.మోహన్ బాబు తనకు అరెస్ట్ నుండి రక్షణ కల్పించాలని గత కొంతకాలం క్రితం హై కోర్టు కి అప్పీల్ చేసుకున్నాడు. నేడు మోహన్ బాబు అప్పీల్ ని హై కోర్టు విచారించి, ఆయన రిక్వెస్ట్ ని తిరస్కరించింది. అంతే కాకుండా ఫోన్ కాల్స్, మెసేజ్లపై ఫోరెన్సిక్ రిపోర్టు అవకాశమని పేర్కొంటూ విచారణను మార్చి 3 కి వాయిదా వేసింది. అయితే హై కోర్టు ముందస్తు బైలు నిరాకరించడంతో పోలీసులు ఈ కేసు విషయం లో ఒకవేళ మోహన్ బాబు ని విచారణ కోసం రిమాండ్ కి తీసుకెళ్లినా అడిగేవాళ్ళు ఉండరంటూ సోషల్ మీడియా లో విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. క్రమశిక్షణ కు మారుపేరుగా పేరొందిన మోహన్ బాబు, ఇలా రిమాండ్ కి వస్తే రావాల్సి వస్తే ఆయన మనసు చాలా నొచ్చుకునే అవకాశం ఉందని అంటున్నారు విశ్లేషకులు. అయితే ఆయన విచారణ కి అందుబాటులో ఉంటాడా లేదా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న.ఇదంతా పక్కన పెడితే చాలా కాలం తర్వాత మోహన్ బాబు మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తూ చేస్తున్న చిత్రం 'ది ప్యారడైజ్'. నేచురల్ స్టార్ నాని హీరో గా నటిస్తున్న ఈ చిత్రం లో మోహన్ బాబు నాని కి తండ్రి పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే ఆయన పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల అవ్వగా, ఆడియన్స్ నుండి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం తో పాటు అజయ్ భూపతి దర్శకత్వం లో రమేష్ బాబు తనయుడు జయ కృష్ణ , మరియు రాషా తండాని హీరో హీరోయిన్లు గా నటిసున్న 'శ్రీనివాస మంగపురం' చిత్రం లో కూడా మోహన్ బాబు కీలక పాత్ర పోషిస్తున్నాడు.

## చంద్రగిరి కోటలో రాయల వారి విగ్రహం ఏర్పాటు చేయాలి

అమరావతి,చంద్రగిరి కోటలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని అసెంబ్లీలో ప్రస్తావించారు. పులివర్తి నాని మాట్లాడుతూ పెనుగొండ తరువాత చంద్రగిరి కోటను విజయనగర సామ్రాజ్యం వారు ఇక్కడ నుండి పరిపాలించారు. శ్రీకృష్ణదేవరాయలు వారు జనవరి 17వ తేదీన1471 సంవత్సరంలో జన్మించారు. శ్రీకృష్ణదేవరాయలు వారికి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి చాలా అనుబంధం ఉంది. శ్రీకృష్ణదేవరాయలు వారు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ఏడు వారాల నగలు కూడా సమర్పించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున చంద్రగిరి కోటలో శ్రీకృష్ణదేవరాయలు ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం తరఫున చేయవలసిందిగా అసెంబ్లీలో స్పీకర్ ను కోరారు.

## యాదవ సంఘాల ఆందోళన

కర్నూలు,కర్నూలు లో శ్రీకృష్ణ దేవాలయం ముందు యాదవ సంఘల ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. నంద్యాల చెక్ పోస్ట్ వద్ద ఉన్న శ్రీకృష్ణ దేవాలయం మరియు పక్కన ఉన్న కళ్యాణ మండపం కూల్చివేస్తామని కర్నూలు నగర పాలక సంస్థ అధికారులు నోటీసులు ఇచ్చారని దేవాలయ కమిటీ సభ్యులు, యాదవ సుంఘల నాయకులు ఆందోళన చేశారు. హిందూ దేవాలయాల పైన అధికారులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని యాదవ సంఘల నాయకులు తెలిపారు. దేవాలయాల జోలికి వస్తే చూస్తూ ఉరుకోమని వారు హెచ్చరించారు.

# రోజూ ఇవి రెండు నోట్లో వేసుకోండి - షుగర్ కంట్రోల్, లివర్ ఇక సూపర్..!!



లవంగాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు. లవంగాలు ఆహారానికి రుచితో పాటు అనేక వ్యాధులను నయం చేయటంలో మేలు చేస్తాయి. రోజూ కేవలం 2 లవంగాలు నమలడం వల్ల అనేక ఆరోగ్య పరమైన లాభాలు ఉన్నాయి. పవర్ ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్, యూజీనాల్ దీనిలో ఉంటాయి. అందుకే వీటిని పోషకాల పవర్‌హౌజ్ అని అంటారు. కొన్ని ఆరోగ్య సంబంధిత సమస్యలను వదిలించుకోవాలనుకుంటే, లవంగాలను ప్రత్యేక పద్ధతిలో తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది. రోజుకి రెండు లవంగాలు తింటే శరీరంలోని అనేక సమస్యలు నయమవుతాయని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. లవంగాలలో వాపును తగ్గించే గుణాలను అధికంగా కలిగి ఉండటం వల్ల ఆర్థరైటిస్ వంటి సమస్యల వల్ల వచ్చే వాపును తగ్గుతుందని నిపుణులు అంటున్నారు. లవంగాల్లో యూజినాల్ ఎక్కువగా ఉండటం వల్ల డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడకుండా సహాయపడుతుందని నిర్ధారించారు. రోజువారీ ఆహారంలో భాగంగా వీటిని చేర్చుకోవడం వల్ల మంచి ఆరోగ్య ఫలితాలను పొందవచ్చుని నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో సీ విటమిన్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, వాపు తగ్గించడానికి ఉపయోగపడుతుంది. రోజూ ఉదయం లేదా సాయంత్రం లవంగాలు మరిగించిన నీటిని తాగడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. లవంగాలు యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చిగుళ్ల నొప్పి కూడా తగ్గడమే కాకుండా నోటి దుర్వాసనను అడ్డుకుంటుందని చెబుతున్నారు. ఇది నోటిలోని బాక్టీరియాతో పోరాడటానికి కూడా సహాయపడుతుందని వివరిస్తున్నారు. మరిన్ని కనుగొనండి చక్కెర విటమిన్ ఆరోగ్యానికి షుగర్ ఆరోగ్య ఆరోగ్యాన్ని ఆరోగ్యం జాతీయ వార్తలు సబ్స్క్రిప్షన్ లవంగాలు జీర్ణక్రియను ప్రోత్సహించే సహజ జీర్ణ లక్షణాలను కలిగి ఉంటాయి. లవంగం రోజు తీసుకోవడం వల్ల వివిధ రకాల జీర్ణ సమస్యలకు చికిత్స చేయడంతో పాటు జీర్ణక్రియను సులభ తరం చేస్తుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. లవంగాలలోని యూజినాల్, ఫ్లేవనాయి డ్లు వంటి సమ్మేళనాలు ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని డయాబెటిస్ రీసెర్చ్ జర్నల్?లో ప్రచురితమైన అధ్యయనం ద్వారా తెలుస్తోంది. ఇవి గ్లూకోజ్ శోషణ తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో దోహదపడుతుందని తెలిపారు. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు లవంగాలను రోజూ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు. లవంగాలలోని యూజినాల్ కాలేయంలో పేరుకుపోయిన కొవ్వు, విష పదార్థాలను తొలగించడం ద్వారా కాలేయ పనితీరును మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇక, లవంగం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి తోడ్పుతుంది. కొలెస్ట్రాల్ స్థాయి ల ను తగ్గించడానికి, ఆరోగ్యకరమైన రక్తప్రసరణకు దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# హెల్మెట్ పెడితే జుట్టు రాలుతుందా? బట్టతల వస్తుందన్న భయంలో నిజమెంత?

బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు ఎంతో అవసరం. అయితే చాలా మంది వాహనదారులు హెల్మెట్ పెట్టుకుంటే జుట్టు ఊడిపోతుందని.. త్వరగా బట్టతల వస్తుందని భయపడుతుంటారు. ఆ భయంతో హెల్మెట్ ధరించకుండా ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. మరి హెల్మెట్‌కు, జుట్టు రాలడానికి నిజంగానే సంబంధం ఉందా? నిపుణులు ఏం అంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. హెల్మెట్ ధరించడం వల్ల నేరుగా జుట్టు రాలదు. కానీ హెల్మెట్‌ను వాడే పద్ధతి సరిగ్గా లేకపోతే మాత్రం జుట్టుకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హెల్మెట్ వల్ల జుట్టు రాలడానికి ప్రధానంగా రెండు కారణాలు ఉంటాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. మరిన్ని కనుగొనండి ష్టవశ్రీఎవబి ఆరోగ్యం హెల్మెట్ క్రీడలు వీడియో స్ట్రీమింగ్ సేవలు ." 1. ట్రాక్షన్ అలోపేసియా మీరు వాడే హెల్మెట్ మరీ బిగుతుగా ఉంటే అది జుట్టు కుదుళ్లను నిరంతరం వెనుకకు లాగుతుంది. అలా పదేపదే జుట్టుపై ఒత్తిడి పడటం వల్ల కుదుళ్లు బలహీనపడి జుట్టు రాలడం మొదలవుతుంది. దీనినే వైద్య పరిభాషలో 'ట్రాక్షన్ అలోపేసియా' అంటారు. 2. చెమట, ఇన్‌ఫెక్షన్లు హెల్మెట్ పెట్టుకున్నప్పుడు తలకు గాలి సరిగ్గా ఆడదు. దీనివల్ల లోపల చెమట పడుతుంది. హెల్మెట్ లోపల ఉండే ప్యాడింగ్ మురికిగా ఉంటే, ఆ చెమట వల్ల బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. ఇది జుట్టు కుదుళ్లను దెబ్బతీసి జుట్టు రాలడానికి కారణమవుతుంది. జుట్టు రాలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు: హెల్మెట్ ధరిస్తూనే మీ జుట్టును సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ చిట్కాలు పాటించండి: కాటన్ స్కార్ఫ్ వాడండి: హెల్మెట్ పెట్టుకునే ముందు తలకు ఒక కాటన్ స్కార్ఫ్ లేదా రుమాలు కట్టుకోండి. ఇది చెమటను పీల్చుకోవడమే కాకుండా, హెల్మెట్‌కు జుట్టుకు మధ్య ఘర్షణను తగ్గిస్తుంది. హెల్మెట్ లోపలి ప్యాడింగ్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేయండి. వీలైతే వాష్ చేయగలిగే ప్యాడింగ్ ఉన్న హెల్మెట్లను ఎంచుకోండి. ×తడి జుట్టుతో వద్దు: స్నానం చేసిన వెంటనే జుట్టు తడిగా ఉన్నప్పుడు హెల్మెట్ పెట్టుకోవద్దు. తడి వల్ల ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు త్వరగా వ్యాపిస్తాయి.సరైన సైజు: మరీ టైట్‌గా కాకుండా.. కరెక్ట్ సైజులో ఉన్న హెల్మెట్‌ను ఎంచుకోండి. ×సొంత హెల్మెట్: వీలైనంత వరకు వేరొకరు వాడిన హెల్మెట్ వాడకపోవడమే మంచిది. దీనివల్ల ఒకరి తలలోని ఇన్‌ఫెక్షన్లు మరొకరికి సోకవు.



# బీహార్ స్పెషల్ "లిట్టి చోఖా" ఈజీగా ఎలా చేయాలంటే..?

బీహార్ లోనే కాకుండా దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న సాంప్రదాయ వంటకం "లిట్టి చోఖా"( తక్కువ పదార్థాలతో, ఆరోగ్యకరంగా, రుచికరంగా తయారయ్యే ఈ వంటకం ఇప్పుడు దేశమంతటా ఫుడ్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. కాగా నూనె తక్కువగా ఉపయోగించే హెల్తీ వంటకంగా కూడా ఇది అందర్నీ ఆకర్షిస్తోంది. ఫైబర్, ప్రోటీన్ అధికంగా ఉండే సత్తు పిండి.. కాల్చిన కూరగాయల వల్ల వచ్చే ప్రత్యేకమైన స్మోకీ ఫ్లేవర్ దీనిని మరింత స్పెషల్ గా మారుస్తున్నాయి. అలానే ఈ వంటకాన్ని ఇంట్లోనే సులభంగా, ఓవెన్ లేకపోయినా తయారు చేసుకోగలగడం కూడా బాగా కలిసొచ్చే అంశం. ప్రత్యేకమైన రుచితో తయారయ్యే లిట్టి చోఖాను ఈసారి మీ ఇంట్లో తప్పకుండా ట్రై చేయండి. కుటుంబసభ్యులందరికీ నచ్చే ఈ బీహారీ స్పెషల్ మీ వంటింటికి కొత్త రుచిని తీసుకువస్తుంది. ఇప్పుడు ఈ టేస్టీ వంటకం ఎలా చేయాలో స్టెప్ బై స్టెప్ మీకోసం ప్రత్యేకంగా..' లిట్టి చోఖా తయారీకి కావలసిన పదార్థాలు.. లిట్టి కోసం: గోధుమ పిండి - 2 కప్పులు నెయ్యి - 2 టేబుల్



స్పూన్లు వాము (క్యారమ్ సీడ్స్) -½ స్పూన్ ఉప్పు - రుచికి తగినంత నీరు - అవసరమైనంత ఖీ పూరణం కోసం: సత్తు (వేయించిన శనగపిండి) - 1 కప్పు తురిమిన అల్లం - 1 స్పూన్ తరిగిన వెల్లుల్లి - 1 స్పూన్ సన్నగా తరిగిన ఉల్లిపాయ - 1 పచ్చిమిర్చి - 2 (తరిగినవి) కొత్తిమీర ఆకులు - తగినంత కలోంజి (ఉల్లి విత్తనాలు) -½ స్పూన్ నిమ్మరసం - 1 టేబుల్ స్పూన్ ఆవాల నూనె - 1 టేబుల్ స్పూన్ ఉప్పు - రుచికి తగినంత చోఖా కోసం: " వంకాయ - 1 పెద్దది బంగాళదుంపలు - 2 టొమాటోలు - 2 ఆవాల నూనె - 1 టేబుల్ స్పూన్ తరిగిన వెల్లుల్లి - 1 స్పూన్ పచ్చిమిర్చి - 1-2 ఉప్పు - రుచికి తగినంత కొత్తిమీర ఆకులు - తగినంత తయారీ విధానం.. లిట్టి పిండి తయారీ.. ఒక పెద్ద గిన్నెలో గోధుమ పిండి, నెయ్యి, వాము, ఉప్పు వేసి బాగా కలపాలి. తర్వాత తగినంత నీరు వేసుకుంటూ మెత్తని కానీ కొంచెం గట్టిగా ఉండే పిండిలా ముద్ద చేయాలి. 15-20 నిమిషాలు మూత పెట్టి పక్కన ఉంచాలి. పూరణం తయారీ.. సత్తు పిండిలో అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కొత్తిమీర, కలోంజి, నిమ్మరసం, ఆవాల నూనె, ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమం తడి తడిగా ఉండాలి. లిట్టి తయారు చేయడం.. పిండిని చిన్న ఉండలుగా చేసి, చేతితో మధ్యలో గోతులు చేసి అందులో సత్తు పూరణం నింపాలి. అంచులను ముడివేసి గుండ్రంగా బంతుల్లా తయారు చేయాలి. లిట్టి కాల్చడం.. సాంప్రదాయంగా బొగ్గు నిప్పులపై కాల్చుతారు. ఇంట్లో అయితే తవాలో తక్కువ మంటపై తిప్పుతూ కాల్చవచ్చు. ఓవెన్‌లో 180ళీఅ వద్ద 25-30 నిమిషాలు, ఎయిర్ ఫ్రైయర్‌లో 180ళీఅ వద్ద 15-20 నిమిషాలు.. బంగారు రంగు వచ్చేవరకు కాల్చాలి. చోఖా తయారీ.. వంకాయ, బంగాళదుంపలు, టొమాటోలను నేరుగా మంటపై లేదా ఓవెన్‌లో కాల్చి తొక్క తీసేయాలి. వాటిని చేతులతో లేదా ముద్దపెట్టి మెత్తగా చేయాలి. అందులో ఆవాల నూనె, వెల్లుల్లి, పచ్చిమిర్చి, ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలపాలి. వడ్డించే విధానం.. వేడి వేడి లిట్టీలను కొద్దిగా నెయ్యిలో ముంచి, పక్కన చోఖాతో పాటు వడ్డించాలి. కావాలంటే పచ్చి ఉల్లిపాయ ముక్కలు, నిమ్మ ముక్కలు కూడా జోడించవచ్చు.

# చిన్న చిన్నవే.. ఈ వాస్తు చిట్కాలు పాటించండి.. ఊహించని మార్పు చూస్తారు!



వాస్తు ఇంటికే కాదు.. శరీరానికి కూడా ఉంటుందని తెలుసుకోండి. అంటే ఏ దిక్కున నడవాలని, ఏ దిక్కు తినాలనేవి కాదు.. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించినవి. ఆత్మవిశ్వాసం లోపించి చాలమంది జీవితంలో పైకెదగలేకపోతుంటారు. కానీ వారికి ఆత్మవిశ్వాసం ఉంటే అద్భుతాలు సృష్టించగలుగుతారు. ఎంత కష్టపడి పనిచేసినా చాలామంది విజయాలు సాధించలేకపోతుంటారు. అందుకు చాలా కారణాలుంటాయి. అందులో ఒకటి, ప్రధానమైంది.. ఆత్మవిశ్వాసం లోపించడం. అది ఉండటానికి ఎటువంటి వాస్తు నియమాలు పాటించాలనే విషయాన్ని మనకు నిపుణులు తెలియజేస్తున్నారు. పక్షులకు ఆహారం పెట్టండి, నీరు పోయండి. మీకు దగ్గరలో ఉన్న మూగజీవాలకు తోచినంత ఆహారం పెట్టండి. ప్రతిరోజు చేయడంవల్ల అది మీకు అలవాటుగా మారుతుంది. ప్రతి జీవిలోను భగవంతుడే ఉంటాడు. మీలో కూడా ఉంటాడు. మీరు చేస్తున్న పనికి సంతోషిస్తాడు. మిమ్మల్ని విజయంవైపు నడిపిస్తాడు. ఆకలితో ఉన్న ఏ జీవికి అన్నం పెట్టినా చాలు. అన్నం అంటే అన్నం అనే కాదు.. అది తినగలిగేది ఏదైనా సరే. మీరు ఉండే గదిలో ఉదయించే సూర్యుడి ఫొటో పెట్టండి. అలాగే గుర్రం ఫొటోను, ఏడు గుర్రాలున్న ఫొటో అయినా పెట్టండి. ఇవన్నీ మీ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. గదిలో ఖాళీ గోడకు ఎదురుగా కూర్చోవద్దు. దీనివల్ల మీ ఆత్మవిశ్వాసం దెబ్బతింటుంది. మీ ఇంట్లో ఎప్పుడూ శనిదేవుడి యంత్రం ఉండేలా చూసుకోండి. ఇంటి సింహద్వారం వద్ద పచ్చి మిరపకాయలు, నిమ్మకాయలు వేలాడదీయండి. శనివారం రోజు ఇలా చేయండి. ఇంట్లో అక్వేరియంలో 2 బంగారు చేపలను పెంచండి. ఉదయాన్నే నిద్రలేచి సూర్యుడికి నమస్కరించండి. ప్రతిరోజూ 'ఆదిత్య హృదయ స్తోత్రం'ను చదవండి. ప్రతిరోజూ సూర్యుడికి నీటిని సమర్పించడంవల్ల కూడా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆహారాన్ని తూర్పు దిక్కున కూర్చొని తినండి. ఇంటి కిటికీలను ఎప్పుడూ తెరిచివుంచాలి. ఇలా చేస్తే సానుకూల శక్తి ఇంట్లోకి ప్రవేశిస్తుంది. కుక్కలకు బిస్కెట్లు పెట్టండి. మంచినీరు పోయండి. మీ ఇష్టం.. అవి తినగలిగేవి పెట్టండి. ఆవులకు పచ్చి గడ్డి వేయండి. మూగజీవాలపై ఎప్పుడూ ప్రేమను చూపండి. అవి మీ దగ్గరకు వస్తుంటే విదిలించొద్దు. కుక్కలు ఎవరినీ ఏమీ చేయవు. చాలామంది మనుషులను చూసి అరుస్తున్నాయనుకుంటారు. కానీ అది ఇంకో కుక్కను చూసి అరుస్తుందనే విషయాన్ని తెలుసుకోండి. . ప్రతిరోజు ఉదయాన్ని గాయత్రి మంత్రం పఠించండి. ఇంట్లో గోడకు ఒక పర్వత చిత్రాన్ని ఉంచండి సమయాన్ని గడపండి. తమ తప్పులను తెలుసుకోకుండా, ఇతరుల తప్పులను వెతికేవారితో సమయాన్ని గడపొద్దు.

## వాస్తు ప్రకారం కొన్ని వస్తువులను బహుమతులుగా ఇవ్వకూడదు.. తెలుసుకోండి

కుటుంబంలో ఏదైనా శుభకార్యం జరిగినా, లేదంటే మనం ఏదైనా శుభకార్యానికి వెళ్లినా బహుమతులు రావడం, బహుమతులు ఇవ్వడం తప్పనిసరి. కొందరు డబ్బులిస్తారు.. మరికొందరు వస్తువులిస్తారు.. ఇంకొందరు బొమ్మలను, పుస్తకాలను ఇస్తుంటారు. అయితే కొన్ని కొన్ని సందర్భాల్లో బహుమతులుగా ఇవ్వకూడని వస్తువులున్నాయి. వాటి గురించి తెలుసుకోండి. ఎందుకంటే అవి బహుమతులుగా ఇవ్వకూడదు. అయితే కొన్ని వస్తువులిస్తే మనుషుల మధ్య అనుబంధాలు బలపడతాయి. అదృష్టాన్ని కూడా తెస్తాయి. వ్యక్తిగతంగా మన భావోద్వేగాలను గులాబి రంగు స్ఫటికం అదుపు చేస్తుంది. ప్రేమకు తిరూపం. సహచరులతో అనుభూతిని పెంపొందించుకునే సామర్థ్యాన్ని అందిస్తుంది. మరిన్ని కనుగొనండి వీడియో స్ట్రీమింగ్ సేవలు లైఫ్ స్టైల్ బ్లాగ్ విద్య ఉద్యోగ మార్గదర్శకత్వం సైన్స్ టెక్నాలజీ బ్లాగ్ ప్రేమకు ఎల్లలు లేవు అని నిరూపించినవారు రాధాకృష్ణులు. అది ఫొటో అయినా, విగ్రహం అయినా మంచిదే. మీరు ప్రేమించే వ్యక్తికి బహుమతిగా ఇవ్వండి. బహుమతిగా ఏ వస్తువు ఇవ్వాలా అనే డైలమా వద్దు. సమయస్ఫూర్తితో వ్యవహరించి పవిత్రమైన వస్తువులను ఇవ్వండి. మీ దగ్గరి మనుషుల





మనసులను గెలుచుకోండి. ప్రేమలో ఉన్నవారు ప్రేమ పక్షులను బహుమతిగా ఇచ్చుకోవాలి. దీనివల్ల అపార్థాలన్నీ తొలగిపోతాయి. అనుబంధాలు బలపడతాయి. తియ్యగా మరతాయి. ఈ పక్షులను నైరుతి దిక్కున పెట్టుకోవాలి. ప్రేమకు, ప్రశాంతతకు ప్రతీక లాఫింగ్ బుద్ధ. ఇది మనసుకు ప్రశాంతతను చేకూరుస్తుంది. ఇది బహుమతిగా ఇస్తే మీ జీవితం ప్రశాంతంగా గడుస్తుంది. కారణం శుక్రుడు" దీర్ఘచతురస్రాకారంలో, చతురస్రాకారంలో ఉండే బంగారు రంగు ఫొటో ఫ్రేములు జీవితంలో స్థిరత్వాన్ని కలిగిస్తాయి. ఇటువంటి జంట ఫొటోలు ఉన్న ఫొటో ఫ్రేములను బహుమతిగా ఇవ్వొచ్చు.

# స్పోర్ట్స్ న్యూస్

## ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ డకౌట్లు.. నంబర్ 1 బ్యాటర్ వైఫల్యానికి అంతమెప్పుడు?!



టీ20ల్లో నంబర్ 1 బ్యాటర్.. ఇంకేముంది వరల్డ్‌కప్‌లో వీరకొట్టుడుతో వైరలవుతాడు.. భారత జట్టు మూడో కప్పు విజయంలో అభిషేక్ శర్మ కీలకమవుతాడని సెలెక్టర్లే కాదు అభిమానులూ అనుకున్నారు. కానీ, సీన్ రివర్సవుతోంది. టీమిండియాకు ప్రధాన బలంగా ఎదిగిన అతడే ఇప్పుడు ప్రధాన బలహీనతగా మారాడు. అవును.. ఏడాది కాలంగా నిలకడగా రాణించిన అభిషేక్ మెగాటోర్నీలో మాత్రం డకౌట్లతో వార్తల్లో నిలుస్తున్నాడు. పవర్ హిట్టర్‌గా జట్టుకు శుభారంభం ఇస్తాడనుకుంటే.. పేలవ షాట్లతో వికెట్ ఇచ్చేసి మిగతా వారిపై ఒత్తిడి పెంచుతున్నాడు. అమెరికాపై తొలి ఓవర్లోనే ఔటైన అభిషేక్.. పాక్‌పై, నెదర్లాండ్స్‌పైనా సున్నా చుట్టేశాడు. లీగ్ దశలో సరే.. కీలకమైన నాకౌట్ దశలో ఈ డేరింగ్ బ్యాటర్ ఇలానే ఆడితే విజయావకస్వదేశంలో పొట్టి ప్రపంచకప్ ఆడుతున్న భారత జట్టు ఓపెనర్ అభిషేక్ శర్మపై కొండంత నమ్మకం పెట్టుకుంది. 200లకు పైగా స్ట్రయిక్ రేటుతో రెచ్చిపోయే ఈ చిచ్చరపిడుగు చెలరేగితే.. ప్రత్యర్థిని సగం దెబ్బతీసేయెుచ్చు అని సూర్యకుమార్ సేన భావించింది. ఏమైందో తెలియదు.. మెగాటోర్నీలో మాత్ర మనోడు వరుసగా సున్నాలు చుట్టేస్తున్నాడు. ఒంటిచేత్తో మ్యాచ్ గమనాన్ని మార్చగల ఈ డాషింగ్ బ్యాటర్ తొలి ఓవర్లోనే పెవిలియన్ చేరుతున్నాడు. వరల్డ్ నంబర్ 1 బ్యాటర్‌గా ప్రపంచకప్‌లో ఆడుతున్న అతడు.. మూడు డకౌట్లతో చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. ఈ ఏడాది ఏకంగా ఐదుసార్లు అతడు ఖాతా తెరవలేదు. ఒక క్యాలండర్ ఇయర్లో అత్యధిక డకౌట్ల(ఆరు పర్యాయాలు)తో పాక్ ఓపెనర్ సయీం ఆయూబ్ ముందున్నాడు.సన్నాహక సిరీస్‌లో న్యూజిలాండ్‌పై సెంచరీతో ఇషాన్ కిషన్ వరుస అర్ధ శతకాలతో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్ చాటుకున్నారు. అయినా.. అభిషేక్ శర్మపై ఎవరికీ కించిత్ అనుమానం కూడా లేదు. 'మనోడు ఇరగదీస్తాడు.. తొలి ఓవర్ నుంచే ఊచకోతతో ప్రత్యర్థిని ఒత్తిడిలో పడేస్తాడు అనుకున్నారు' అభిమానులు. కానీ.. అంచనా తప్పింది. లీగ్ దశలో మూడు మ్యాచుల్లోనూ అభిషేక్ బ్యాట్ నుంచి ఒక్కటంటే ఒక్క పరుగూ రాలేదు. డేంజరస్ బ్యాటర్ కావడంతో ప్రత్యర్థి బౌలర్లు అతడి వికెట్‌పై గురి పెట్టడం మామూలే. కానీ, అభిషేక్ మాత్రం.. తన స్టయిల్ మార్చుకోవడం లేదు. తొలి బంతికే బౌండరీ బాది బౌలర్‌పై పైచేయి సాధించాలనుకునే తత్వం మంచిదే. కానీ.. వరల్డ్‌కప్‌లో అది బెడిసికొడుతోంది. ఫలితంగా.. నంబర్ 1 టీ20 బ్యాటర్ వరుసగా మూడు మ్యాచుల్లో డకౌటయ్యాడు.యూఎస్ఏతో మ్యాచ్‌లో వసీం ఖాన్ పక్కా ప్లాన్‌తో అభిషేక్‌ను ఔట్ చేయగా.. పవర్ ప్లేలోనే 4 వికెట్లు కోల్పోయింది భారత్. పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా సైతం అభిషేక్‌ను ఊరించి బోల్తా కొట్టించాడు. అతడు ఔటైనా.. ఇషాన్ విధ్వంసక ఆటతో పాక్ బౌలర్లను వణికించాడు. ఒకవేళ ఇషాన్ అర్ధశతకం బాదకుంటే టీమిండియా కష్టాల్లో పడేది. చివరి లీగ్ మ్యాచ్‌తోనైనా ఫామ్‌లోకి వస్తాడనుకుంటే.. డచ్ జట్టుపై బౌల్డయ్యాడు అభిషేక్.నెదర్లాండ్స్ పేసర్ ఆర్యన్ దత్ ఏకంగా బౌల్డ్ చేసి తొలి ఓవర్లోనే వికెట్ సాధించాడు. దూకుడే మంత్రగా ఆడే ఈ లెఫ్ట్ హ్యాండర్.. ఇషాన్ కిషన్‌లా బంతిని అంచనా వేసి ఆడితే మంచిదని మాజీలు సూచిస్తున్నారు. పాక్‌పై ఇషాన్ ఆడిన ఇన్నింగ్స్ మ్యాచ్ ఫలితాన్ని శాసించింది. అలానే.. అభిషేక్ కూడా ఆడితే నాకౌట్‌లో భారత్‌కు ఎదురుండదు. కానీ.. వరుస వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుంటే మంచిది. లేదంటే.. ఉప్పెనలా దూసుకొచ్చిన అతడు.. అంతే వేగంగా జట్టుకు దూరమయ్యే అవకాశాల్ని కొట్టిపారేయలేం.ఆసియా కప్‌లో సంచలన ఆటతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు అందుకున్న అభిషేక్ శర్మ.. ప్రపంచకప్ ఆడాలనేది నా కల అని చెప్పడం మనందరికి తెలుసు. అతడు కలగన్నట్టే తొలిసారి పొట్టి వరల్డ్‌కప్‌లో ఆడే సువర్ణావకాశం వచ్చింది. ఇక బాదుడే బాకీ అనుకున్న అభిషేక్ .. తీరా మైదానంలో మాత్రం నిరాశపరుస్తున్నాడు. సూపర్ 18లో దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వేతో భారత జట్టు తలపడనుంది. మూడింటా మూడు.. లేదంటే రెండు గెలిస్తేనే సెమీస్ చేరుతుంది. సో.. బిగ్ గన్ అభిషేక్ ఫామ్‌లోకి రావాల్సిన టైమ్ వచ్చేసింది.

## ఆ విషయం నాకు ముందే తెలుస్తుంది.. నేను మెరుగవుతున్నాను: దూబె




ఐసిసి టి-20 ప్రపంచకప్‌లో భాగంగా బుధవారం నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ విజయంలో భారత ఆల్ రౌండర్ శివమ్ దూబె కీలక పాత్ర పోషించాడు. 31 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సులతో 66 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అయితే దూబె పేరు చెబితే స్పిన్నర్లను బాగా ఆడుతాడు అని అనేవారు. కానీ, ఇప్పుడు సీమ్ బౌలింగ్‌లోనూ దంచుతున్నాడు. ముఖ్యంగా షార్ట్ పిచ్ బంతులను చక్కగా ఎదురుకుంటున్నాడు. నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మొదట కొన్ని డాట్ బాల్స్ ఆడినప్పటికీ.. ఆ తర్వాత వేగం పెంచి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ విషయంపై మ్యాచ్ అనంతరం దూబె మాట్లాడాడు... ఒకవేళ నేను 10 బంతుల్లో కేవలం 2 పరుగులు చేశాను అనుకోండి. తర్వాత అయిదు బంతుల్లో నేను రెండు సిక్సులు కొడితే... సరిపోతుంది. ఆ విషయం ఎప్పటికీ నా మనసులో ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో ఆడిన ప్రతిసారీ మనం నేర్చుకుంటాం. నేను తెలివిగా మారాను. నాకు ఏ బౌలర్ ఎప్పుడు ఏ బంతి వేస్తాడో అని కాస్త ముందుగానే తెలిసిపోతుంది. ఫాస్ట్ బౌలర్ స్లో బంతులు సంధించగలడని నాకు తెలుసు. నేను వీటి మీద చాలా ప్రాక్టీస్ చేశాను. నేను మెరుగవుతున్నాను" అని దూబె అన్నాడు.

## పాక్‌కు ఎదురు దెబ్బ.. భారత్ రాయబారితో బంగ్లా మంత్రి భేటీ!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య దెబ్బతిన్న క్రికెట్ సంబంధాలను పునరుద్ధరించేందుకు ఆ దేశ కొత్త ప్రభుత్వం ముందడుగు వేసింది. బంగ్లాదేశ్‌లో ప్రజామద్దతుతో కొత్తగా బీఎన్‌పీ ప్రభుత్వం కొలువుదీరిన సంగతి తెలిసిందే. ఈ ప్రభుత్వంలో యువజన, క్రీడల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అమీనుల్ హక్.. భారత్‌తో స్నేహపూర్వక చర్చల ద్వారా విభేదాలను పరిష్కరించుకుంటామని తాజాగా ప్రకటించారు.మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అమీనుల్ హక్ భారత డిప్యూటీ హైకమిషనర్‌తో భేటీ అయ్యారు. క్రికెట్ వివాదాలపై స్నేహపూర్వక చర్చలు జరిపి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. దాంతో పాకిస్థాన్‌కు గట్టి షాక్ తగిలనట్లు అయ్యింది. బంగ్లాదేశ్‌ను రెచ్చగొట్టి ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ నుంచి బంగ్లాదేశ్ తప్పుకునేలా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తెరవెనుక రాజకీయం చేసిన సంగతి తెలిసిందే.బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడికి నిరసనగా దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. దాంతో ఐపీఎల్ నుంచి ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తొలగించాలని కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఆదేశించింది. దాంతో ఆగ్రహానికి గురైన బంగ్లా క్రికెట్ బోర్డు.. భారత్ వేదికగా జరిగే




తమ ప్రపంచకప్ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని విజ్ఞప్తి చేసింది.అయితే బంగ్లా ఆటగాళ్ల భద్రతకు ముప్పు లేదని, అందుకు తమది హామీ అని ఐసీసీ స్పష్టం చేసింది. మ్యాచ్‌లు తరలించడం కుదరదని చెప్పింది. బీసీబీకి మద్దతుగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు గళం వినిపించింది. బంగ్లాదేశ్ టోర్నీ నుంచి తప్పుకునేలా పావులు కదిపింది. దాంతో ఐసీసీ బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌కు అవకాశం కల్పించింది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా భారత్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నామని పీసీబీ డ్రామా ఆడింది. చివరకు బంగ్లాదేశ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోమని ఐసీసీ హామీ ఇవ్వడంతో భారత్‌తో మ్యాచ్ ఆడి చిత్తుగా ఓడింది.ఈ క్రమంలోనే బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల బంగ్లాదేశ్ క్రికెట్ నష్టపోయిందని భావించిన బీఎన్‌పీ ప్రభుత్వం.. భారత్‌తో క్రీడా సంబంధాలను మెరుగుపర్చుకోవడంపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే అమీనుల్ హక్ భారత్‌తో చర్చలు జరిపేందుకు ముందుకు వచ్చారు. ఇకపై పొరుగుదేశంతో సత్సంబంధాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## నిశాంక హాఫ్ సెంచరీ.. లీగ్ దశలో ఆఖరి పంచ్ ఎవరిదో..!



చివరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిశాంక(62) అర్ధ శతకంతో చెలరేగాడు. వేదికగా జింబాబ్వే బౌలర్లను ఉతికేస్తూ అర్ధ శతకంతో కదం తొక్కాడు. బ్లెస్సింగ్ ముజరబని(2-38), ఎవాన్స్(2-35) మిడిల్ ఓవర్లలో వికెట్ల వేటతో పరుగులు కట్టడి చేసినా.. పవన్ రత్ననాయకే(44) మెరుపు ఇన్నింగ్స్ ఆడడాడు. చివరి ఓవర్లో దునిత్ వెల్లలాగే(15 నాటౌట్) మూడు బౌండరీ బాదగా శ్రీలంక 178 స్కోర్ చేసింది.అదిరే ఆటతో సూపర్ 8కు చేరువైన శ్రీలంక చివరి లీగ్ మ్యాచ్‌లోనూ దంచేసింది. ఆస్ట్రేలియాపై సెంచరీతో మెరిసిన ఓపెనర్ పథుమ్ నిశాంక(62) జింబాబ్వేపైనా ఉతికేశాడు. కుశాల్ పెరీరా(22)తో తొలి వికెట్‌కు 54 రన్స్.. కుశాల్ మెండిస్(14)తో కలిసి స్కోర్ సెంచరీ దాటించిన నిశాంక అర్ధ శతకం తర్వాత గ్రేమీ క్రీమర్(2-27) ఓవర్లో ఔటయ్యాడు. కాసేపటికే కమిందు మెండిస్(7)ను రిటర్న్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు.యితే.. రత్ననాయకే బౌండరీలతో చెలరగగా లంక స్కోర్ బోర్డు ఊపందుకుంది. హాఫ్ సెంచరీకి చేరువైన రత్ననాయకేను ఔట్ చేసిన ఎవాన్స్.. ఆ తర్వాత బంతికే దుషాన్ హేమంతను డగౌట్ చేర్చాడు. కానీ, ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో వెల్లలాగే(15 నాటౌట్) మూడు ఫోర్లు బాదేసి ఆతిథ్య జట్టుకు భారీ స్కోర్ అందించాడు. 7 వికెట్ల నష్టానికి 178 రన్స్ కొట్టిన లంకను జింబాబ్వే ఓడించాలంటే టాపార్డర్ రాణించాల్సిందే.

## తేనటీగల దాడిలో క్రికెట్ అంపైర్ మృతి.. 20 మంది ప్లేయర్లకు గాయాలు

ఉన్నావ్: ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో క్రికెటర్లపై తేనటీగలు దాడి చేశాయి. ఈ ఘటన బుధవారం సాయంత్రం జరిగింది. తేనటీగల దాడిలో 65 ఏళ్ల అంపైర్ మృతిచెందినట్లు కాన్పూర్ క్రికెట్ అసోసియేషన్ ఆఫీస్ బియరర్ తెలిపారు. శుక్లాగంజ్ ఏరియాలోని సప్రూ మైదాన్‌లో ఈ ఘటన జరిగింది. బీ అటాక్‌లో సుమారు 20 మంది క్రికెటర్ల వరకు కూడా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. కాన్పూర్‌కు చెందిన మానిక్ గుప్తా క్రికెట్ మ్యాచ్‌కు అంపైరింగ్ చేస్తున్నాడు. అయితే అకస్మాత్తుగా తేనటీగలు ప్లేయర్లు, అఫీషియల్స్‌పై దాడి చేశాయి. దీంతో మైదానంలో గందరగోళం ఏర్పడింది. తేనటీగల నుంచి తప్పించుకునేందుకు ఆటగాళ్లు, ప్రేక్షకులు పరుగులు తీశారు.తేన టీగల దాడిలో అంపైర్ గుప్తాకు తీవ్ర గాయాలయి నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అక్కడే అతను స్పృహ కోల్పోయాడు. తొలుత అతన్ని శుక్లాగంజ్‌లో ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆ తర్వాత అతన్ని కాన్పూర్‌లోని లాలా లజ్‌పత్ రాయ్ ఆస్పత్రికి తరలించారు. కానీ అతను మృతిచెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. తేనటీగల దాడిలో మరో అంపైర్ కూడా గాయపడ్డారు. కాన్పూర్ క్రికెట్ సంఘం ప్రెసిడెంట్ ఎస్ఎన్ సింగ్ తన ప్రకటనలో అంపైర్ మానిక్ గుప్తా మృతిని ధ్రువీకరించారు. గుప్తాను ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో అతని ముఖం, శరీరంపై ఇంకా తేనటీగలు పట్టుకుని ఉన్నట్లు చెప్పారు. అంపైర్ మృతి పట్ల కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు.



## పసికూన ఇటలీపై వెస్టిండీస్ ఘన విజయం

కోల్‌కతా: ఐసిసి టి20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్ జట్టు తమ ఖాతాలో మరో విజయాన్ని జత చేసుకుంది. ఇటలీతో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో 42 పరుగుల తేడాతో నెగ్గింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి.. 165 పరుగులు చేసింది. వెస్టిండీస్ బ్యాటింగ్‌లో కెప్టెన్ హోప్ 75 పరుగులతో విరుచుకుపడగా.. ఛైజ్(24), రుతర్ ఫర్డ్(24) ఫర్వాలేదు అనిపించారు. విండీస్ నిర్ధేశించిన ఈ లక్ష్యాన్ని ఇటలీ చేరుకోలేకపోయింది. 18 ఓవర్లలో 123 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఇటలీ బ్యాటింగ్‌లో మానెన్టి 26, స్మట్స్ 24, మెస్కా 19 పరుగులు చేశారు. అలా వెస్టిండీస్ ఈ మ్యాచ్‌లో 42 పరుగుల తేడాతో విజయం సాధించి సూపర్-8 మ్యాచ్‌లకు సిద్ధమవుదోంది.






# శ్రీవిష్ణు సూపర్ హిట్ మూవీకి సీక్వెల్!



ఓ సినిమా సక్సెస్ అయిందంటే దానికి మేకర్స్, హీరోలు చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదు. ఆ హిట్‌ని క్యారీ ఫార్వర్డ్ చేస్తూ మరో సక్సెస్ దక్కించుకోవాలని చూస్తున్నారు. హిట్ సినిమాలకు సీక్వెల్స్, పార్ట్ 2..పార్ట్ 3 అంటూ అదే కథలని కంటిన్యూ చేస్తూ వరుస సక్సెస్‌లని తమ ఖాతాలో వేసుకుంటున్నారు. ఈ తరహా సినిమాలకు ప్రేక్షకుల కూడా బ్రహ్మరథం పడుతుండటంతో మేకర్స్ చాలా వరకు హిట్ సినిమాలకు సీక్వెల్స్‌ని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే చాలా వరకు క్రేజీ సినిమాలకు సీక్వెల్స్ రానున్న నేపథ్యంలో మరో సూపర్ హిట్ మూవీకి కూడా సీక్వెల్ రాబోతోంది. వరుస హిట్‌లతో కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనిపించుకుంటున్న శ్రీవిష్ణు ప్రస్తుతం రెండు విభిన్న నేపథ్య సినిమాల్లో నటిస్తున్నాడు. యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్‌గా 'మృత్యుంజయ్', ఎంటర్‌టైన్‌మెంట్ ప్రధానంగా సాగే 'విష్ణు విన్యాసం' చిత్రాలు రూపొందుతున్నాయి. ఈ రెండు సినిమాల్లో 'మృత్యుంజయ్' ఫిబ్రవరి 27న రిలీజ్‌కు రెడీ అవుతుండగా, శ్రీవిష్ణు మార్కు ఎంటర్‌టైన్‌మెంట్ నేపథ్యంలో రూపొందిన 'విష్ణు విన్యాసం' ఫిబ్రవరి 28న విడుదల కాబోతోంది. ఇప్పటికే విడుదలైన ఈ రెండు సినిమాల ప్రమోషనల్ కంటెంట్ ఆడియన్స్‌ని ఆకట్టుకుంటూ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఒకేసారి రెండు భిన్నమైన జోనర్ సినిమాలతో శ్రీవిష్ణు ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. దీంతో ఈ రెండు సినిమాలు సక్సెస్ అవుతాయని ట్రేడ్ వర్గాలు బలంగా చెబుతున్నాయి. ఇదిలా ఉంటే గత ఏడాది శ్రీవిష్ణు రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'సింగిల్' మంచి విజయాన్ని సాధించి హీరోగా శ్రీవిష్ణుకు మంచి పేరు తెచ్చి పెట్టింది. కేతిక శర్మ, ఇవానా హీరోయిన్‌లుగా నటించిన ఈ మూవీఎండింగ్‌లో శ్రీవిష్ణు సింగిల్‌గా మిగిలిపోవడం.. ఆ తరువాత వచ్చే సన్నివేశాలతో సీక్వెల్‌కు దర్శకుడు కార్తీక్ రాజు ప్రస్తుతం దీనికి సీక్వెల్ చేసే పని మొదలు పెట్టాడు. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వస్తుందని హీరో శ్రీవిష్ణు స్పష్టం చేశారు. దీంతో కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీవిష్ణు సినిమా కోసం ఎదురు చూస్తున్న ఆడియన్స్ ఖుషీ అవుతున్నారు. సీక్వెల్‌లో హీరోయిన్స్ మారే అవకాశం ఉంది. 'సింగిల్'లో నటించిన కేతికశర్మ పెళ్లి చేసుకుని వెళ్లిపోయినట్టుగా, ఇవానా కాబోయే వాడితో సెటిల్ అయినట్టుగా చూపించారు. దీంతో సీక్వెల్‌లో మరో ఇద్దరు హీరోయిన్‌లని దించేసే అవకాశం ఉంది. వాళ్లు ఎవరు? ఏంటీ అన్నది త్వరలోనే బయటికి రానుంది.




# అందాల జాతర మొదలుపెట్టిన నభానటేష్!




టాలీవుడ్ కు 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో బాగా దగ్గరైన కన్నడ సోయగం నభా నటేష్, సోషల్ మీడియాలో తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో నెటిజన్ల మనసు దోచుకుంటోంది. అచ్చమైన తెలుగు అమ్మాయిలా లెహంగాలో మెరుస్తూ, తన చిరునవ్వుతో అందాల జాతరను తలపిస్తోంది. గ్లామర్ పాత్రలకే కాదు, సంప్రదాయబద్ధమైన లుక్‌లోనూ తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలి ఉందని నభా మరోసారి నిరూపించుకుంది. ఈ పిక్స్ చూస్తుంటే నభా రీ-ఎంట్రీ అదిరిపోనుందని అర్థమవుతోంది. కళ్ళతోనే కవితలు రాస్తున్న ఇస్మార్ట్ బ్యూటీ: సాధారణంగా నభా నటేష్ అంటే మనకు ఆ చలాకీతనం, మాస్ డైలాగులు గుర్తొస్తాయి. కానీ ఈసారి ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. అదిరిపోయే డ్రెస్సులో, కళ్ళలో ఒకరకమైన మెరుపుతో ఆమె ఇచ్చిన పోజులు కుర్రకారుకే కాదు, పెద్దవారికి కూడా నచ్చేలా ఎంతో హుందాగా ఉన్నాయి. ఈ ఫోటోల కింద ఆమె ఇచ్చిన క్యాప్షన్ కూడా అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. మనం ఇంట్లో మనిషి లాగ సహజంగా కనిపిస్తున్న నభాను చూసి, అందమంటే నీదేనమ్మా, లుక్ సో బ్యూటీ అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. అనారోగ్యం నుంచి అద్భుతమైన పునరాగమనం: నభా నటేష్ కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడే ఒక ప్రమాదం వల్ల ఆమె భుజానికి తీవ్ర గాయమైంది. దీనివల్ల ఆమె దాదాపు రెండేళ్ల పాటు వెండితెరకు దూరంగా ఉండాల్సి వచ్చింది. చివరిగా డార్లింగ్ అనే సినిమాలో చేసింది. అది అంతగా ఆడలేదు, అయితే ఆ కష్టకాలంలో ఎంతో ధైర్యంతో ఆమె పోరాడి, మళ్ళీ పూర్వపు ఫిట్‌నెస్‌ను సాధించింది. ఇప్పుడు వరుసగా కొత్త ప్రాజెక్టులకు సంతకం చేస్తూ తన సెకండ్ ఇన్నింగ్స్‌ను ఘనంగా మొదలుపెట్టింది. నిఖిల్ సరసన 'స్వయంభూ' వంటి భారీ చిత్రాల్లో నటిస్తూనే, ఇలాంటి గ్లామర్ ఫోటోషూట్‌లతో నిత్యం వార్తల్లో నిలుస్తోంది. కష్టాలను అధిగమించి మళ్ళీ వెలుగులోకి రావడం ఆమెలోని ఆత్మవిశ్వాసానికి నిదర్శనం. నభా నటేష్ కేవలం అందం మాత్రమే కాదు, అద్భుతమైన నటనతోనూ మనల్ని అలరించింది. ఇప్పుడు ఆమె చేస్తున్న ఈ అందాల జాతర చూస్తుంటే, రాబోయే రోజుల్లో టాలీవుడ్‌లో మరిన్ని బ్లాక్ బస్టర్ హిట్లు ఆమె ఖాతాలో చేరతాయని స్పష్టమవుతోంది. ఇక సాధారణ ప్రేక్షకులకు కూడా ఆమె హుందాతనం ఎంతో నచ్చుతోంది. తన నవ్వుతో, నటనతో నభా ఇలాగే మరిన్ని తరాల వారిని అలరించాలని, తెలుగు వెండితెరపై తిరుగులేని నటిగా ఎదగాలని కోరుకుందాం.

# అనుపమా.. కొత్త సైకలాజికల్ థ్రిల్లర్

వరుస సినిమాలతో పాన్ ఇండియా వ్యాప్తంగా దూసుకుపోతోంది మలయాళ ముద్దుగుమ్మ అనుపమా పరమేశ్వరన్ ఇటీవల 'లాక్‌డౌన్' అనే సినిమాతో ప్రేక్షకుల ఎదుటకు వచ్చి మంచి మార్కులు కొట్టేసింది. ప్రస్తుతం దక్షిణాదిలో ప్రతి భాషలో రెండేసి చొప్పున చిత్రాలతో బిజీగా ఉంది. ఇదిలా ఉండానే తాజాగా ఈ అమ్మడు ఎస్ కే జీ ఎంటర్టైన్మెంట్ బెంచ్‌మార్క్ స్టోరీటెల్లర్స్ సంయుక్తంగా నిర్మించనున్న ఓ క్రేజీ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంటెన్స్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి ఆర్జే షాన్ దర్శకత్వం వహించనుండగా, శివిన్ నారంగ్, ప్రేరణ అరోరా, కిరణ్ బల్లపల్లి నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. అయితే... గతంలో అనుపమ షాన్ కాంబినేషన్‌లో వచ్చిన షార్ట్ ఫిల్మ్‌కు అద్భుత స్పందన రావడంతో.. ఇప్పుడు అదే కాంబనేషన్ తో కొత్త కాన్సెప్ట్‌తో మరోమారు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. నేడు అనుపమ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. ఈ సినిమా షూటింగ్ మేలో ప్రారంభం కానుండగా.. టైటిల్‌ను త్వరలో ప్రకటించనున్నారు






# దిల్ రాజు కాన్ఫిడెన్స్ వెనకున్న కారణం?

విధి చిత్రం అంటే ఇదే. ఎవరైతే వద్దని రిజెక్ట్ చేశారో వారే కావాలని వెంటపడేలా చేస్తుంది. నమ్మకం లేదన్న వారే ఫుల్ కాన్ఫిడెన్స్‌తో సపోర్ట్‌గా నిలబడేలా చేస్తుంది. అదే డెస్టినీ అంటే. వివరాల్లోకి వెళితే.. యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ నటించిన లేటెస్ట్ మూవీ 'గాయపడ్డ సింహం'. ఈ మూవీ ద్వారా కశ్యప్ శ్రీనివాస్ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. రీసెంట్‌గా విడుదల చేసిన టీజర్‌తో సినిమాపై అంచనాలు పెంచేశారు. ఫరీయా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. అమెరికా వెళ్లాలనుకుని విశ్వప్రయత్నాలు చేసే ఓ యువకుడి కథగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. సెటైరికల్ కామెడీ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా టీజర్‌తో ఆకట్టుకోవడం, టైటిల్ కూడా వైరల్ కావడంతో దీనికి బిజినెస్ పరంగా మంచి డిమాండ్ ఏర్పడింది. దీంతో ఈ మూవీకి సంబంధించిన థియేట్రికల్ రైట్స్‌ని రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ హక్కుల్ని కూడా దిల్ రాజు సొంతం చేసుకోవడం గమనార్హం. భారీ సినిమాలని నిర్మించే దిల్ రాజు ఈ మూవీ తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్‌తో పాటు ఓవర్సీస్ హక్కుల్ని ఫ్యాన్సీ రేటుకు, అది కూడా నాన్ రిఫండబుల్ పద్ధతిలో సొంతం చేసుకోవడానికి బలమైన రీజనే ఉందట. ఈ మూవీ కంటెంట్‌తో పాటు కమర్షియల్‌గా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లని రాబడుతుందనే బలమైన నమ్మకం



కలగడం వల్లే దిల్ రాజు ఈ మూవీ థియేట్రికల్ రైట్స్‌ని ఫ్యాన్సీ రేటుకి దక్కించుకున్నారనే టాక్ వినిపిస్తోంది. తరుణ్ భాస్కర్ నటించిన 'ఓం శాంతి శాంతి శాంతిః' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభావాన్ని చూపించలేకపోయింది. అయినా దాన్ని పట్టించుకోకుండా 'గామపడ్డ సింహం'లో ప్రేక్షకుల్ని ఎట్రాక్ట్ చేయగల వైబ్‌ని గమనించిన దిల్ రాజు ఈ మూవీ హక్కుల్ని ఫ్యాన్సీరేటుకు తీసుకున్నారని, ఈ సినిమా ప్రేక్షకుల్ని ఎంటర్‌టైన్ చేస్తుందని ఆయన బలంగా నమ్ముతున్నారని ఇన్ సైడ్ టాక్. అయితే ఇదే సమయంలో తరుణ్ భాస్కర్ చేసిన ఫస్ట్ మూవీ చర్చనీయాంశంగా మారుతోంది. ఈ మూవీని ముందు దిల్ రాజుకే చూపించారు. అప్పట్లో ఇది పెద్దగా వర్కవుట్ కాదని, రిలీజ్ చేయలేనని దిల్ రాజు అన్నారట. దాంతో 'పెళ్లిచూపులు' సురేష్ బాబు కాంపౌండ్‌లోకి వచ్చి చేరింది. అలా థియేటర్లలోకి వచ్చింది. హిట్ అనిపించుకుని దర్శకుడిగా తరుణ్ భాస్కర్‌కు మంచి పేరు తెచ్చి పెట్టింది. మళ్లీ ఇన్నాళ్లకు 'గాయపడ్డ సింహం'ని కోరి మరీ దిల్ రాజు రిలీజ్ చేయడానికి ఫ్యాన్సీ రేట్ ఇచ్చి ముందుకు రావడం ఆసక్తిని రేకెత్తిస్తోందని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. డెస్టినీ అంటే ఇదే అని ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే రాబట్టుకోవడం అని దీన్నే అంటారని మరి కొందరు కామెంట్ చేస్తున్నారు. రిలీజ్‌కు ముందే చర్చనీయాంశంగా మారిన ఈ సినిమా సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**